AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 180 | ఆదివారం 25, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



పాతబస్తీలో బీజేపీ విజయ సంకల్ప సభలో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా నగరానికి చేరుకున్నారు. ఉప్పల్ ప్రాంతంలో ఆయన ఆటోలో ప్రయాణించారు. జనాలతో ముచ్చటిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఓ కేంద్రమంత్రి అయి ఉండి ఇలా సాధారణ ప్రయాణికుడిలా ఆటోలో ప్రయాణించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



మేడారంలో సమ్మక్క- సారలమ్మ జాతర కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరుతో శనివారం నాడు నిలువెత్తు బంగారాన్ని ఎమ్మెల్సీ కవిత సమర్పించారు. ఆన్‌లైన్‌లో టీ యాప్ ఫోలియో అనే యాప్ ద్వారా కవిత బంగారాన్ని సమర్పించారు.




## మేడారం మహాజాతర సక్సెస్ ..

### 1.35 కోట్ల మంది రాక: మంత్రి సీతక్క

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

మేడారం మహా జాతర విజయవంతమైందని, నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతర నేటితో ముగియడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామన్నారు.అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది. వనప్రవేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చెప్పారు. రేపటి వరకు కూడా అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.



# ధరణి సమస్యలకు చెక్

ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు.

- పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి
- 2.45 లక్షల పెండింగ్ కేసులు
- సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

2లో



# యాదాద్రి థర్మల్ పనులు వేగవంతం చేయండి

### - డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం..



నల్లగొండ,అక్షిత ప్రతినిధి :

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర మంత్రుల బృందం పవర్ ప్లాంట్‌ను సందర్శించింది. బేగంపేట నుంచి హెలికాప్టర్ లో విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్, ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు చేరుకున్నారు. ముందుగా ప్లాంట్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎండీ గెస్ట్ హౌస్‌లో ఉన్నతాధికారులతో ప్రాజెక్టు పనులపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.




వార్త 2లో

## తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యాక్షుడిగా జి.చిన్నారెడ్డి

# వారితో కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం

### బీజేపీ ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణ సంపద దోచుకున్న బీఆర్ఎస్ నేతలతో కాంగ్రెస్ ప్రభుత్వం లోపాయికారి ఒప్పందం చేసుకుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శనివారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.... తెర వెనుక కుట్రలు, కుమ్మక్కు రాజకీయాలు బీఅర్ఎస్, కాంగ్రెస్‌కు అలవాటు అయ్యాయని ఆరోపించారు. బీజేపీ చెప్పిందే చేస్తుందని.. ఏ విషయనైనా బహిరంగంగా చెబుతుందని అన్నారు.

# కాసులిస్తేనే ఫైల్ కదిలేది

- ప్రతి ఫైల్‌కు రేట్
- ఈ సీట్లోకి డబ్బులిచ్చే వచ్చా !
- సంపాదించుకోవాలి కదా !!
- ఎలక్షన్... కలెక్షన్
- విజిలెన్స్ ఆరా !!!

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

**ఎటువంటి ఫైల్ కదలాలన్నా.... కాసులివ్వాల్సిందే. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఫైల్ కు రేట్ ఫిక్సట. కాసులు చెల్లించనిది... ఫైల్ ఎటువంటి పరిస్థితుల్లోనూ కదలదు. ఈ సీట్లోకి డబ్బులిచ్చే... వచ్చా... అది కూడ బెట్టాలి కదా.... అంటూ ఎలక్షన్... కలెక్షన్ ను తలపించేలా ఎన్నికల కమీషన్ అధికారులు తీరిది. ఉన్న విధులకు అధనంగా ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులకు డబుల్ జీతాన్ని పొందే వీలుంది. అదే అదునుగా భావించిన అధికారులు అమ్యామ్యాలు దండుకుంటుండ్రు.**

వడ్డించేవా డు మనోడైతే... కడబంతిల ఉన్నా మన



కు అందాల్సింది అందుతుంది. ప్రతి ఫైల్ కు రేట్ ఫిక్స్ చేసుకుని తిలాపాపం తలాపిడికెడు అన్న చందంగా ఎన్నికల కమీషన్ అధికారులు కాసులను దండుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ తంతంగం ఆనోటా... ఈ నోటా నుంచి... ఏకంగా ఫిర్యాదులు సీఎంవోకు చేరడంతో ఎన్నికల కమీషన్ లో జరిగిన అవినీతి చిట్టాపై విచారించేందుకు



విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తుండ్రు. ఎన్నికలను సమర్థవంతంగా, సజావుగా రీపోలింగ్ కు తావివ్వకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగించిన చీఫ్ ఎన్నికల అధికారిగా వికాస్ రాజ్ కు కీర్తితెచ్చినప్పటికి కింది స్థాయి సిబ్బంది అనుసరించిన విధానాలతో ఎన్నికల కమీషన్ కు మాయనిమచ్చ అంటుకుంది.ఎన్నికలను సజావుగా చేపట్టేందుకు ఎన్నికల కమీషన్ స్వతంత్ర ప్రతిపత్తి కల్గి ప్రత్యేక అధికారాలను కూడకట్టుకుంటుంది. లోక్ సభ,అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చేసిన ఖర్చుకు కూడా ఆడిటింగ్, క్రాస్ చెక్ కూడా ఉండదు. ఎన్నికల ప్రక్రియను పురస్కరించుకుని ఆయా సందర్భాల్లో ఎంతటి ఖర్చుకైనా వెనుకాడకుండా ఖర్చుచేస్తుంది. ఉద్యోగుల జీతభత్యాలు, ఓటర్ల నమోదు మొదలుకొని ప్రింటింగ్, స్టేషనరీ, హోర్డింగ్, పబ్లిసిటీ, పేపర్, టివి యాడ్స్ తదితర... మిగతా 5లో

# తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యాక్షుడిగా జి చిన్నారెడ్డి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా మాజీ మంత్రి జి చిన్నారెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా నియాకమైన చిన్నారెడ్డి కేబినెట్ హోదాను కలిగి ఉండనున్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుంచి చిన్నారెడ్డి పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కానీ అంతలోనే చిన్నారెడ్డి పేరును తొలగిస్తూ మేఘా రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. మేఘా రెడ్డి.. నిరంజన్ రెడ్డిపై భారీ మెజార్టీతో గెలుపొందారు. జి చిన్నారెడ్డి వనపర్తి నియో జకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985లో యువజన కాంగ్రెస్ నేతగా ఉన్న చిన్నారెడ్డి.. వనపర్తి నియోజకవర్గంలో పోటీ చేసి టీడీపీ అభ్యర్థి బాలకృష్ణయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. 1989లో మళ్లీ పోటీ చేసి బాలకృష్ణయ్యపై విజయం సాధించి, తొలిసారి శాసనసభలో అడుగుపెట్టారు చిన్నారెడ్డి. 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రావుల చంద్రశేఖర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 1999 ఎన్నికల్లో రావుల చంద్రశేఖర్ రెడ్డిపై చిన్నారెడ్డి 3,500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2004 ఎన్నికల్లోనూ గెలుపొందారు. వైఎస్సార్ కేబినెట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేశారు. 2009 ఎన్నికల్లో రావుల చేతిలో ఓటమి పాలయ్యారు చిన్నారెడ్డి. 2014 ఎన్నికల్లో చిన్నారెడ్డి గెలుపొందారు. మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు చిన్నారెడ్డి. 2018 ఎన్నికల్లో నిరంజన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2021లో జరిగిన హైదరాబాద్ %--% రంగారెడ్డి %--% మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూశారు.

# దేశంలో నిరుద్యోగం పెరిగింది: ప్రియాంకాగాంధీ

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

కేంద్రంలో బీజేపీ అధికారంవల్లే దేశంలో నిరుద్యోగం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, సోనియాగాంధీ తనయ ప్రియాంకాగాంధీ విమర్శించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర ఇవాళ ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాకు చేరుకోగా.. ఆయనతోపాటు ఆయన సోదరి ప్రియాంకాగాంధీ కూడా ఆ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. అధికార బీజేపీపై విమర్శల వర్షం కురిపించారు. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ అసమర్థ వైఖరివల్లే దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఆమె విమర్శించారు. రాహుల్‌గాంధీ యాత్రకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆమె ఇంకా ఏమన్నారంటే.. 'మీకు ఉద్యోగాలు రానంత వరకు ఎలాంటి సదుపాయాలు సమకూరవు. పేపర్ లీకేజీలు ఆగవు. అభివృద్ధి జరగదు.' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా మీరు ఎదుర్కొంటున్న అనుభవాలను బేరీజు వేసుకుని వచ్చే ఎన్నికల్లో మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రియాంకాగాంధీ జనానికి సూచించారు. కేంద్రంలో అధికారం చేతులు మారితేనే పేద ప్రజల తలరాతలు మారుతాయని అన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దంపతులు



అక్షిత న్యూస్ రాయపర్తి

మండలంలోని సన్నూరు శ్రీ స్వయంవ్యక్త వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని శనివారం రోజు ఆలయంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులకు ఆలయ ధర్మకర్తలు పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయక్ మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ రాయపర్తి ఎంపీటీసీ అయిత రామచందర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజునాయక్ బసబోయిన సుధాకర్ చిన్నాల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంవ్యక్త వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అక్షిత న్యూస్ రాయపర్తి

మండలంలోని సన్నూరు స్వయంవ్యక్త శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని శనివారం నాడు ఆలయంలో ఘనంగా నిర్వహించారు. సుందరంగా అలంకరించిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అర్చకుల మంత్రోచ్చారణల మధ్య భక్తులు ఆనందోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈధుల కంటి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంగునూరి అశోక్ వుల్లంగుల యాదగిరి ఎల్లారెడ్డి విక్రమ్ రెడ్డి గబ్బెట బాబు తదితరులు పాల్గొన్నారు



# రైతులపై మోడీ ప్రభుత్వ దమనకాండను ఖండించండి



-కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కు చట్టబద్ధత కల్పించాలి

-రైతులపై కాల్పులకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఢిల్లీలో కనీస మద్దతు ధరకు (ఎంఎస్‌పి) చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ రైతులు ఆందోళన చేస్తుంటే వారిపై కాల్పులు జరపటం సిగ్గుచేటని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలపైన మోడీ సర్కార్ దమనకాండకు వ్యతిరేకంగా శనివారం ఖమ్మం నగరంలోని నిర్మల్ హృదయ్ సెంటర్‌లో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయటం జరిగింది.అనంతరం సిపిఎం జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు కనీస మద్దతు ధర పంట మార్పిడి వ్యర్థాల దహనం అంశాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చర్చలు జరిపి చట్టం తేవాలని కోరుతూ శాంతియుతంగా ఆందోళనలు చేస్తుంటే కవ్వింపు చర్యలకు పాల్పడి రైతులపైన కాల్పులు జరిపి ఒక యువ రైతును పొట్టన పెట్టుకున్నదని ఇదేనా రామ రాజ్యం అని విమర్శించారు.రైతులపై బుల్లెట్లు, టియర్ గ్యాస్ షెల్స్ ఉపయోగించడం సిగ్గుచేటని విమర్శించారు.మోడీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర వివక్షతను ఎదుర్కొంటుందని కేంద్రం చూపు మాత్రం కార్పొరేట్ సంస్థలవైపు ఉన్నదని అన్నారు. దేశంలో కోట్లాది మంది భారతీయులకు ఆహార భద్రత జీవనోపాధిని కల్పిస్తున్న వ్యవసాయ రంగం చాలాకాలంగా నష్టపోతున్నదని అలాంటి వ్యవసాయ రంగానికి చేయూత నందించాల్సిన మోడీ సర్కార్ నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించటం రైతులకు శాపంగా మారిందని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేశంలో వ్యవసాయ సంక్షోభం తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం జిల్లా కమిటి సభ్యులు మెరుగు సత్యనారాయణ టి.విష్ణువర్ధన్ పి.రమ్య ఆర్.ప్రకాష్ 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ జిల్లా నాయకులు నర్రా రమేష్ పగడాల నాగేశ్వరరావు చింతల రమేష్ సదానందం ప్రతాపనేని వెంకటేశ్వర్లు ప్రవీణ్ గాలి అంజయ్య బీబీ ఉపేందర్ నాయక్ కృష్ణ సిహెచ్.వీరభద్రం గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యలకు చెక్

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

2.45 లక్షల పెండింగ్ కేసులు

సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. మొదటి విడతగా వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. శనివారం సచివాలయంలో ధరణి కమిటీతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

నెలల్లో హడావుడిగా చేపట్టిన భూ సమగ్ర సర్వేతోనే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు. సమస్యలను మరింత



సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ రేమండ్ పీటర్, అడ్వకేట్ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ బి.మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

లోతుగా అధ్యయనం చేయాలని, ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరముందని సీఎం అన్నారు. భూముల రికార్డులపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు చెక్ పెట్టడంతో పాటు కొత్త సమస్యలు రాకుండా ఉండాలని సీఎం



శాంతికుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీసీఎల్ఏ అధికారి లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు. 2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. అప్పుడు కేవలం మూడు

కమిటీ సభ్యులను అప్రమత్తం చేశారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా శాశ్వత పరిష్కారానికి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అప్పటివరకు తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.



# ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తాను

జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి







వనస్థలిపురం,అక్షిత ప్రతినిధి

శనివారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని సమస్యలు వివరించడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణా, ప్రధాన కార్యదర్శి రామ చారి, గౌరవ అధ్యక్షులు వెంకటేష్, సలహాదారులు బిక్షపతి గౌడ్,జై సింఘ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్

ంరవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ కేవి కృష్ణారావు




ఖమ్మం/అక్షిత బ్యూరో :

బహుజనులను భక్తి పాటలతో ఏకం చేసిన మహోన్నత వ్యక్తి సంత్ రవి గురుదాస్ అని డాక్టర్ కేవి కృష్ణారావు తెలిపారు శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తి కవి గురు రవిదాస్ జయంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి డాక్టర్ సి రాజ సార్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఫోరం చైర్మన్ ఖమ్మం జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ డాక్టర్ కేవి కృష్ణారావు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక తెలంగాణ రాష్ట్రీయ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాసాటి హన్మంతరావు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు అమనగంటి సిద్దేశ్వర్ సతీష్ అశోక్ దనుంజయ్ విజయ్ కుమార్ ప్రభాకర్ లు నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కేవి కృష్ణారావు మాట్లాడుతూ బహుజన సమాజానికి వారు చేసిన సేవలను స్మరించుకుని మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసి లో చెప్పులు కుట్టే నిరుపేద కుటుంబంలో జన్మించారు.ఆధ్యాత్మిక గురువుగా బహుజనులను తన కవిత్వంతో ఏకం చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా తన కళం నుంచి ఎన్నో కవిత్వాలు జాలువారిన కవిగా అందరికీ సుపరిచితమేనని భక్తి ఉద్యమానికి చెందిన భారతీయ ఆధ్యాత్మిక కవి-సన్యాసి రవిదాస్ అని కొనియాడారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి యువతకు సూచించారు. 60 కంపెనీలు ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ ధ్రువపత్రాలను తీసు కొని ఉదయం 9 గంటల వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రాంగణంలోకి యువతీ యువకులు చేరుకోవాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఏటా ఈ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కోనోకార్పస్ మొక్కలను తొలగించాలి

## - కరెంట్ సంబాలను తలపించేలా మొక్కలు

## - పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

ప్రజల ఆయుషును తగ్గించే మొక్కలు ఏపుగా పెరిగి అందంగా ఉంటుదని పంచితే ప్రమాదమే అలాంటి కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని చెప్పిన మున్సిపల్ అధికారులు పట్టింపులేనట్టు చూస్తున్నారు.కోనోకార్పస్ మొక్కలు నాటి అవి ఏపుగా పెంచడం ద్వారా పర్యావరణంలో ఆక్సిజన్ తొలగిపోయి కార్బన్డయాక్సైడ్ విడుదల చేయడంతో మానవాళికి హానికరంగా మారుతున్నాయి. విషవాయువులు తొలగిపోయి ప్రజలు ఆరోగ్యంగా జీవించేందుకు పట్టణాలలో గత ప్రభుత్వం నాటిన మొక్కలు ప్రాణాంతకంగా మారాయి.ఇదేంటి కార్బన్ డై ఆక్సైడ్ ను పీల్చుకుని మనిషికి జీవనాధారమైన ఆక్సిజన్ ను వదిలే మొక్కలు ఇలా మారడమేమిటని అను కుంటున్నారా అవును మీరు చదువుతున్నది నిజమే ప్రాణవాయువును ఇవ్వాల్సిన చెట్లు ప్రాణాంతక గాలులను విసర్జిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా గత తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో కంబ్రాటేసీ జాతికి చెందిన కోనో కార్పస్ అనే లక్షలాది మొక్కలను నాటింది పార్క్ లో, రోడ్ల మద్యలో, వాకర్స్ ట్రాక్కు ఇరువైపులా ఇలా ఎక్కడ



పడితే అక్కడ నీడ కోసం నాటారు. కానీ ఆ మొక్క ప్రాణాంతకమని తెలిసాక గత తెలంగాణ ప్రభుత్వం వాటిని వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ కొన్ని చోట్ల కొనో కార్పస్ మొక్కలు తొలగించడంతో విఫలమైంది. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్ల మద్యలో వాకింగ్ ట్రాక్లవెంట, దర్శ నమిస్తున్నాయి.తెలంగాణ ప్రభుత్వం వాటిని తొలగించాలని ఆదేశాలు జారీ చేసిన వాటిని ఇంకా తొలగించ లేకపోవడానికి కారణం ఏమిటనని ప్రజలు ఆశ్చర్య పోతున్నారు.

**కరెంట్ స్తంభాలను తలపించేలా**

కోనోకార్పస్ మొక్కలు కరెంటు స్తంభాలను తలపించేలా ఎపుగా పెరిగి కరెంట్ తీగలకు తగులుతున్నాయి. అసలు కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని ఆదేశాలు ఉన్న మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టింపు లేనట్టు చూస్తున్నారు. మొక్కలు ఏపుగా పెరిగి కరెంటు స్తంభాలను మించేలా వైర్లకు తాకుతూన్నాయి. కోనో కార్పస్ మొక్కలు ఆ విధంగా



పెరగడంతో స్తంభాల కుండే లైట్లు ఫోకస్ సరిగా రోడ్డుపై పడటంలేదు. దీనితో వాహనదారులు రాత్రిపూట ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మొక్కలను తొలగించాలి.

**పలుసార్లు పత్రికలో ప్రచురణ**

కొనోకర్పస్ మొక్కలను తొలగించాలని కొన్ని సార్లు పత్రికలో ప్రచురించిన కూడా మున్సిపల్ అధికారులకు చెవినపట్టడం లేదు.చిట్యాల పట్టణంలో చిన్న పిల్లల, మహిళలు, పెద్దల వరకు ఉదయాన్నే 4 గంటలకు మంచి గాలిని పీల్చుకుంటు ఆరోగ్యానికి ఎటువంటి రోగాలు రాకుండా జాగింగ్ చేస్తుంటారు. మరికొందరు పిల్లలు కరాటే నేర్చుకోవడానికి, ఉదయాన్నే బయటకు వస్తుంటారు. కానీ కోనోకార్పస్ మొక్క పుష్పాల నుంచి వెలువడే పుప్పొడి పల్ల అలర్జీ, శ్వాసకోశ, ఆస్తమా సమస్యలు వస్తాయి. పర్యావరణ వ్యవస్థలో ఈ మొక్కతో ఎలాంటి ఉపయోగం లేకపోగా అనేక దుష్ప్రభావాలను మాత్రం కలుగజేస్తుంది. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మోనో కార్పస్ మొక్కలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# నామినేటేడ్ పదవులలో ముస్లీం మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## -మైనార్టీ నాయకులు జిలానీ డిమాండ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లాలో ముస్లీం మైనార్టీలకు నామినేటేడ్ పదవులలో ప్రాధాన్యత ఇవ్వాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ జిలానీ డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాలో 15 శాతం పైగా ఉన్న ముస్లీం మైనార్టీలలో గంప గుత్తుగా కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలిపారని వారిని దృష్టిలో పెట్టుకోని ఖమ్మం జిల్లా ముస్లీం మైనార్టీలకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ఖమ్మం గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఈ సారి కుడా మైనార్టీలకే దక్కాలని ఇతర రాష్ట్ర జిల్లా స్థాయి పోస్ట లలో సైతం ముస్లీం మైనార్టీలకు సముచిత ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలన్నారు.ఖమ్మం జిల్లాలో మైనార్టీలందరు కాంగ్రెస్ పార్టీకే మద్దతు గా నిలుస్తున్నారని బీఆర్ యస్ మైనార్టీలను మోసం చేసిందని ఈ సారి కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక భూమిక షోషించిన మైనార్టీలకు అత్యదిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రాబోయో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని రెండు లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ముస్లీం మైనార్టీలాందరు సహాకరించాలని కోరారు.

# ప్రభుత్వానికి ఆర్థిక సాయంగా 20 వేల పింఛన్ ను ప్రకటించిన రిటైర్డ్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్

## జాఫర్ ను అభినందించి సత్కరించిన జర్నలిస్టులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం అనే నాటి పాటకు సారూప్యమే 78 సంవత్సరాల రిటైర్డ్ ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్ ప్రభుత్వ ఆర్థిక స్థితిని అర్థం చేసుకొని సంక్షేమ పథకాల అమలులో నేను సైతం అనే దృక్పథంతో తనకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ రూ.20 వేలను ఖమ్మం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు విలేకరుల సమావేశంలో తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం నగరానికి చెందిన ఏఆర్ రిటైర్డ్ కానిస్టేబుల్ (పిసి 1336) గులాం జాఫర్ పాల్గొని మాట్లాడుతూ తాను 1981లో కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందానన్నారు.ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించి ప్రజా సంక్షేమ పథకాల అమలుకోసం తన వంతుగా పాటుపడుతున్నానని అన్నారు. అలాగే జిల్లాలో ఆర్థికంగా ఉన్నటువంటి మేధావులు విద్యావంతులు డాక్టర్లు, ఆసుపత్రి యాజమాన్యాలు వ్యాపారులు రాజకీయ నాయకులు అధిక మొత్తంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించి రాష్ట్రంలోనూ దేశంలోనూ సాయం చేసుటలో ఖమ్మం జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ సలీం పాల్గొన్నారు.ఈ సింధర్భంగా రిటైర్డ్ కానిస్టేబుల్ జాఫర్ ను జర్నలిస్టులు సన్మానించారు.




# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేది ఎవరూ..?

## విద్యార్థులలో మానవతా విలువలు మర్చిపోవాల్సిందేనా....?

## విద్యార్థులకు నైతిక విలువలు కలిగి ఉన్నాయా....?

## విద్యార్థులకు సామాజిక బాధ్యత ఉందా....?

## ఉపాధ్యాయులా..?తల్లిదండ్రులా.. ....?ప్రభుత్వమా......?

**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**

విద్యార్థుల సామాజిక అవగాహన లోపం వల్ల ఇటు సమాజంపై అటు రక్త సంబంధాలపై ఏ మాత్రం అవగాహన లేకుండా ఇలా ప్రవర్తించాలో తెలియని అయోమయం స్థితిలో ఉన్న ఇప్పటి జనరేషన్ విద్యార్థులను చూస్తుంటే కొంతకాలం తర్వాత రక్త సంబంధాలు అనేవి క్రమానుసారంగా అంతరించి పోతాయి అనడానికి నిలువెత్తు నిదర్శనం ఇప్పటి చదువుకుంటున్న విద్యార్థుల లోకం. ఇప్పటి చదువుకుంటున్న విద్యార్థులలో నీతి నియమాలతో కూడిన మానవతా విలువలు కలిగిన సామాజిక సృహను, పెద్దలను గౌరవించడం , చిన్నవారితోనే స్నేహపూర్వకంగా ఉండటం , కలిగించే విద్యను అందించాలి. యువత అత్యధికంగా కలిగి ఉన్న దేశం మన దేశమే కాబట్టి యువత అత్యంత శక్తిగా ఎదగాలంటే తప్పనిసరిగా క్రమశిక్షణ అవసరం. అప్పుడే నా దేశం గొప్ప దేశంగా గర్వంగా చెప్పగలుగుతాము . అప్పుడు అన్ని రంగాల్లో భారతదేశం మొట్టమొదటి స్థానాన్ని కైవసం చేసుకుంటుంది.

## విద్యార్థులకు మానవతా విలువలు కలిగి ఉన్నాయా..?

అనేదానికి ముక్కు సూటిగా చెప్పాలంటే ఈ యొక్క సమాజంలో ఏ ఒక్క విద్యార్థికి మానవత విలువలు లేవని చెప్పవచ్చు. ఎందుకంటే ప్రస్తుతం ఉన్నటువంటి దూకుడు తనం, స్వార్థం, ఎదుటివారిని చులకనగా చూడటం, పెద్దలను మర్యాదపూర్వకంగా గౌరవించకపోవడం, ఇలా చెప్పుకుంటూ పోతే ఒక వ్యక్తికి మరో వ్యక్తికి మధ్య ఉన్న సత్సంబంధాలు పూర్తిగా తెగిపోయాయని చెప్పవచ్చు. ఈ రోజుల్లో 5జి స్పీడ్ తో దూసుకుపోతున్న దేశంలో ఇంటర్నెట్ ను ఉపయోగించుకుంటూ విద్యార్థులు తమ భవిష్యత్తుకు మంచి మార్గాల్లో అనేకమైన ఓ ఒత్తిళ్ళ లోగిళ్ళలో ఎన్నో తప్పటడుగులు వేస్తూ తమ ప్రాణాలనే ప్రాణంగా పెడుతున్నారు. అనేదానికి చాలా ఉదాహరణలు ఉన్నాయి. కాబట్టి విద్యార్థులు ముఖ్యంగా సామాజిక స్పృహ తోటి వారితో ఎలా మెరుగాలి అని తెలుసుకుంటే అన్ని తనంతట తానే నేర్చుకోగలుగుతాడు. సమాజానికి ఒక కేంద్రబిందువుగా ఒక వ్యక్తి నుండి శక్తిగా ఎదుగుతాడు అనడంలో ఎంతోమంది ఉదాహరణలు ఉన్నాయి .విద్యార్థుల్లో నైతిక విలువలు ఉన్నాయా అనే అంశంపై మాట్లాడాలంటే ఈ రోజుల్లో నైతిక విలువలు పూర్తిగా సన్న గిల్లుతున్నాయి అనడానికి చాలా ఉదాహరణలు ఉన్నాయి. ప్రతి విద్యార్థికి ఒక స్మార్ట్ ఫోన్ తప్పనిసరి వస్తువు అయిపోయింది. విద్యార్థులు తమ స్మార్ట్ ఫోన్లలో అశ్లీలదృశ్యాలు చూస్తూ, మత్తు పానీయాలకు బానిసలు అవుతూ, సోమరులుగా పనిచేతకాక ,ఏ పని చేయాలో తోచక ఎంతో మంది విద్యార్థులు రోడ్లమీద దర్శనమిస్తున్నారు. మరి ఇలాంటి విద్యార్థులకు మార్గదర్శకాలు చూపాల్సింది ఎవరు...!.?

## విద్యార్థుల్లో అసలు సమాజం మీద అవగాహన లేకపోవడం. చాలా



## దురదృష్టకరం. . !

ఇంతసేపు విద్యార్థులు తమ స్వార్థం కోసమే తప్ప, సామాజిక కోసం పట్టించుకునే సమయము, తీరిక అసలు లేదంటే ఎంత సామాజిక అవగాహన ఉందో అర్థమవుతుంది.విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సింది ఎవరు. ...! విద్యార్థుల చక్కని బంగారు భవిష్యత్తును అందాకారం చేస్తుంది ముమ్మాటికి తల్లిదండ్రుల పెంపకమే...!ఎందుకంటే తల్లిదండ్రులు తమబిడ్డలను అల్లారుముద్దుగా, ఏ కష్టం బాధ తెలియనీయకుండా, బాధ్యత రహితంగా పెంచుతున్నారో మన కళ్ళ ముందు ఎన్నో దర్శనాలు చేస్తున్నాం. తల్లిదండ్రులు పిల్లల యొక్క బంగారు భవిష్యత్తు కోసం రాత్రి బవల్లు కష్టపడతారు కానీ పిల్లల యొక్క మంచి చెడులు అరచుకోవడానికి తీరిక ఉండదు. కాబట్టి పిల్లలకు ఎటువంటి కట్టుబాట్లు చెప్పకుండా వాళ్లను ఇష్టానుసారంగా పెంచడం వల్ల చివరికి ఏమవుతాడో..?
ఎలా పెరుగుతాడో.....?

## సమాజానికి ఇలాంటి పని చేస్తాడో. ..?

ఎలాంటి సమస్య తెస్తాడో..?. తెలియని పరిస్థితి..! తల్లిదండ్రులు ఇప్పటికైనా మారి తమ యొక్క పిల్లల భవిష్యత్తు కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం ఈ సమాజ శ్రేయస్సుకోసం ఎంతైనా ఉంది. ఇలాంటి పిల్లలను ఉపాధ్యాయులు , గుర్తించి విద్యార్థుల యొక్క శైలిలో మార్పు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సరైన మార్గనిర్దేశకాలు చేస్తూ, అతనికి దిశా నిర్దేశించడంలో ఒక ఒక మంచి విద్యార్థిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయునిపై ఎంతైనా ఉంది . ముఖ్యంగా ప్రభుత్వం కూడా ఇలాంటి విద్యార్థులకు చొరవ తీసుకొని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి మానసికంగా ఒత్తిళ్లకు గురైన వాళ్లకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇప్పించి తగిన శ్రద్ధ చూపించాలి. విద్యార్థులను మత్తు పానీయాలు నుండి అశ్లీల ప్రపంచం నుండి మెల్లమెల్లగా దూరం చేస్తూ,విద్యార్థుల యొక్క సృజనాత్మకతను వెలికితీయటంలో ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాల్సిందిగా కోరుతున్నాను.

# మేడారం జాతర...

**చీమ కుట్టదు పాము పుట్టదు ఎక్కడపడితే అక్కడ తండోపతండాలుగా....**







**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

గుడి లేదు-గోపురం లేదు..
అర్చన లేదు-అభిషేకం అంత కన్నాలేదు..
తీర్థం లేదు-తీయని లడ్డూ లేదు..
మడి లేదు-మంగళహారతి లేదు..
కొలవడానికి ఓ రూపం లేదు..
కలవడానికి ప్రత్యేక దారుల్లేవు..
ఉన్నదొక్కటే నమ్మకం
లి"అమ్మా" అంటే.. నేనున్నా బిడ్డా అనే నమ్మకం...
ఆ నమ్మకమే అడవిబిడ్డల ఆరాధ్య దైవం
లిమహాజనుల జాతర "సమ్మక్క సారక్క"
చీమకుట్టదు పాము పుట్టదు ఎక్కడపడితే అక్కడ తండోపతండాలుగా గుడారాలు...
నమ్మకమే మన భారతీయత...
ఇదే సనాతన ధర్మం అందించిన

## మహోన్నత ఆచరణీయాత్మక సంప్రదాయం....!

# ఉచిత మెగా వైద్య శిబిరం





**వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి**

శనివారం రెఢీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వనస్థలిపురం డివిజన్ లోని రేడియో కాలనీ పార్క్ కళావేదిక వద్ద రెడి టు సర్వ్ ఫౌండేషన్ తెలంగాణా రాష్ట్ర యువత కమిటీ అద్యక్షులు శివ నేత మరియు రెఢీ టు సర్వ్ టీం రాష్ట్ర కోఆర్డినేటర్ రవి కుమార్ ఆధ్వర్యంలో ముత్తూట్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో 100 మందికి పైగా ఉచితంగా బిపికి సంభందించిన టెస్టులు, షుగర్ , కిడ్నీ , గుండె, లివర్ వ్యాధులకు సబంధించిన రక్త పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహించి రిపోర్టులో అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో రేడియో కాలనీ అధ్యక్షులు కే వెంకటేష్ , ఆర్గనైజేషన్ ఫౌండర్ శంకర్ ,గంజి కృష్ణ అజయ్ సముద్రాల నిఖిల్, శంకర్, తరుణ్, యేశ్వాంత్ సాయి, రమేష్, జరిగింది.

## ఆర్థిక సహాయం అందజేసిన చిన్ననాటి మిత్రులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**




స్నేహం గొప్పతనం చాటుకున్నారు కొంతమంది స్నేహితులు. ఆపదలో ఉన్న తన స్నేహితునికి మేము ఉన్నాం అంటూ అందరూ కలిసి ఆర్థిక సహాయం అందజేసిన సంఘటన నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో కారు చేసుకుంది వేంబాయి గ్రామానికి చెందిన గునగంటి వెంకటేష్ కు కొంతకాలంగా లివర్ సమస్యతో బాధపడుతున్నారు ఇతని డాక్టర్లు సంప్రదించగా లివర్ మార్పిడి చేయాలని చెప్పటంతో అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో చికిత్స కోసం కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న వెంకటేశు పాటు 10 తరగతి (1994-1995) చదువుకున్న చిన్ననాటి స్నేహితులు అతని ఆరోగ్యం బాగుండాలని చికిత్స నిమిత్తం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మందుగుల వెంకటేష్, కుంభం శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# స్థాయి హోదాతో రాదు



'తనను 'మృత్యు వ్యాపారి' అన్నారంటే, అందుకు కారణం తను డైనమైట్‌ను కనుక్కోవడమే కదా? ఇక నుంచి ప్రపంచ శాంతి కోసం తప్పక కృషి చేయాల్సిందే- అనుకుని ఒక దృఢ నిశ్చయానికి వచ్చాడు. ఆయనే శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్! తన ఆస్తినంతా ఒక ట్రస్ట్‌కు రాసిచ్చాడు. మానవత్వాన్ని నిలపడానికి, మహోన్నతమైన సేవలు అందించే ప్రపంచ పౌరులకు తన పేరుతో ప్రతియేటా 'నోబెల్ పురస్కారాలు' అందించాలని ఆ ట్రస్ట్‌ను ఆదేశించాడు. అప్పటి నుండి శాంతి స్థాపనకు సంబంధించి. వైద్య-విజ్ఞాన రంగాలలో నోబెల్ పురస్కారాలు ప్రకటించబడుతూ ఉన్నాయి. మానవాళి అభ్యున్నతి కోసం, సమాజ పురోగతి కోసం ఇలాంటి నిర్ణయాలు ఎంతమంది తీసుకోగలరూ? శాస్త్రవేత్తగా ఆయన అందుకున్న స్థాయి గొప్పది. కానీ, మానవీయ విలువల్ని నిలుపడానికి తీసుకున్న నిర్ణయంతో ఆయన స్థాయి అనూహ్యంగా ఎన్నో రెట్లు పెరిగిపోయింది కదా? అందుకే చెప్పేది-స్థాయి అనేది కేవలం హోదాతోనే రాదు. తీసుకున్న నిర్ణయాలతో కూడా వస్తుంది ! మూరు?డి దృష్టి ధర్మం మీద ఉంటుంది. తెలివిగలవాడి దృష్టి జ్ఞానం మీద ఉంటుంది. మృత్యు వ్యాపారి, డైనమైట్ కింగ్ మరణించాడు అనే వార్త-దాని కింద తన ఫొటో చూసి ఒక వ్యక్తి కంగుతిన్నాడు. ఆ ఫోటో తనదే. కింద పేరు కూడా తనదే-ఆల్‌ఫ్రెడ్ నోబెల్.ఆ రోజు ఆ పత్రిక ఆఫీసులో ఏదో పొరపాటు జరిగి ఉంటుంది. 'శ్రద్ధాంజలి'-శీర్షిక కింద ఎవరి గురించో రాయబోయి తన గురించి రాశారు. విషయం పూర్తిగా తెలుసుకోకుండా, తొందరపడి వేశారు. సరే, మరునాడు సవరణ ప్రచురిస్తారు. అది మామూలే. అయితే విషయం అది కాదు. జనం దృష్టిలో తను హంతకుడిగా, మారణహోమాలు జరిపించేవాడిగా ఉన్నానన్న మాట!'తనను 'మృత్యు వ్యాపారి' అన్నారంటే, అందుకు కారణం తను డైనమైట్‌ను కనుక్కోవడమే కదా? ఇక నుంచి తను ప్రపంచ శాంతి కోసం తప్పక కృషి చేయాల్సిందే-అనుకుని ఒక దృఢ నిశ్చయానికి వచ్చాడు. ఆయనే శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్! తన ఆస్తినంతా ఒక ట్రస్ట్‌కు రాసిచ్చాడు. మానవత్వాన్ని నిలపడానికి, మహోన్నతమైన సేవలు అందించే ప్రపంచ పౌరులకు తన పేరుతో ప్రతియేటా 'నోబెల్ పురస్కారాలు' అందించాలని ఆ ట్రస్ట్‌ను ఆదేశించాడు. అప్పటి నుండి శాంతి స్థాపనకు సంబంధించి. వైద్య-విజ్ఞాన రంగాలలో నోబెల్ పురస్కారాలు ప్రకటించబడుతూ ఉన్నాయి. మానవాళి అభ్యున్నతి కోసం, సమాజ పురోగతి కోసం ఇలాంటి నిర్ణయాలు ఎంతమంది తీసుకోగలరూ? శాస్త్రవేత్తగా ఆయన అందుకున్న స్థాయి గొప్పది. కానీ, మానవీయ విలువల్ని నిలుపడానికి తీసుకున్న నిర్ణయంతో ఆయన స్థాయి అనూహ్యంగా ఎన్నో రెట్లు పెరిగిపోయింది కదా? అందుకే చెప్పేది-స్థాయి అనేది కేవలం హోదాతోనే రాదు. తీసుకున్న నిర్ణయాలతో కూడా వస్తుంది!ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ తన సాపేక్ష సిద్ధాంతం గురించి అనేక విశ్వవిద్యాలయాల్లో ఉపన్యసించేవాడు. అతనితో పాటు అతని కారు డ్రైవరు కూడా ఆడిటోరియంలోకి వెళ్ళి వెనక సీట్లో కూర్చునేవాడు. అయితే ఎప్పుడూ ఐన్‌స్టీన్ ఉపన్యాసం శ్రద్ధగా వినేవాడు. మంచి గ్రహణ శక్తి గల డ్రైవర్ హ్యారీ ఒక సారి ఐన్‌స్టీన్‌తో సరదాగా ఇలా అన్నాడు."ప్రొఫెసర్ సర్! నాకు మీ ఉపన్యాసం అంతా కంఠతా వచ్చేసింది అవకాశం ఇస్తే పొల్లు పోకుండా మీకు అంతా అప్పజెపుతా!""అవునా? అయితే వచ్చే వారం నువ్వే మాట్లాడుదువుగానీ-మనం వచ్చేవారం డార్ట్ మౌత్ అనే చోటికి వెళ్లాల్సి ఉంది. అక్కడి వాళ్లు నన్ను చూడలేదు కాబట్టి గుర్తుపట్టరు. అక్కడ నువ్వే నా బదులు మాట్లాడు. నేను వెళ్ళి వెనక సీట్లో కూర్చుని వింటాను" అని పెద్దగా నవ్వుతూ అన్నాడు ఐన్‌స్టీన్. ఊరికే అనడం కాదు, దాన్నే నిజం చేశాడు. డ్రైవర్ హ్యారీ వెళ్ళి ఐన్‌స్టీన్ ఉపన్యాసాన్ని తు.చ. తప్పకుండా సభికులకు అప్పజెప్పాడు. వెనక కూర్చుని విన్న ఐన్‌స్టీన్ డ్రైవర్ జ్ఞాపక శక్తికి అబ్బుర పడ్డాడు. ఇంతలో ఒక ప్రమాదం జరిగింది. సభికుల్లోంచి ఒక ప్రొఫెసర్ గారు లేచి, ఒక కఠినమైన ప్రశ్న అడిగాడు. డ్రైవర్ హ్యారీ దానికి సమాధానం చెప్పలేదు. అలాగని తను ఎవరన్నది చెప్పుకోనూ లేదు. అందుకే తన తెలివిని ప్రదర్శించాడు. ఐన్‌స్టీన్ స్థాయి ఎక్కడా తగ్గకుండా సమయస్ఫూర్తితో ఇలా అన్నాడు. "ఇంత చిన్న ప్రశ్నకు నేను సమాధానం చెప్పాలా? దీనికి నా డ్రైవర్ వచ్చి చెపుతాడు ఒక్క నిమిషం ఆగండి!" %--% అంటూ వెనక్కి చూడకుండా %--% వెనక వరుసలో కూర్చున్న ఐన్‌స్టీన్ దగ్గరికి వెళ్ళాడు. ఐన్‌స్టీన్ గబుక్కున వెళ్ళి ఆ ప్రశ్నకు సామాధానం చెప్పాడు.ఈ సంఘటనలో అంత పెద్ద శాస్త్రవేత్త అయి ఉండి కూడా ఒక చిన్న ఉద్యోగి డ్రైవర్ ప్రతిభకు కూడా అవకాశం కల్పించాడు ఐన్‌స్టీన్. ఒక రకంగా ప్రోత్సహించాడు. వేరే వాళ్ళయితే "నీకేం తెలుసురా? నోరు మూసుకుని కూర్చో"-అని అనేవారు. ఇక్కడ డ్రైవర్ సమయస్ఫూర్తి అభినందించదగింది. దాన్ని సరదాగా మన్నించిన ఐన్‌స్టీన్ హుందాతనం %--% ఎంత గొప్పదీ?భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జీవితంలో కూడా హుందాగా వ్యవహరించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. తప్పు చేసిన వారిని మెత్తగా మందలించి, వారిని సరైన దారిలో పెట్టడం ఆయనకు చేతనయ్యేది. దేశ ప్రధానిగా ఒక స్థాయికి చేరడం ఒక ఎత్తయితే, మానవవాదిగా అందుకు ఎన్నో రెట్లు ఎదిగి ప్రవర్తించడం ఆయన జీవితంలో చూస్తాం. నైతికంగా దిగజారి ఉన్నత పదవులు అలంకరించిన వారి గురించి ఏం మాట్లాడతాం? సమకాలీనంలో అలాంటి వారిని ఈ దేశ ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. అందుకే గతానికీ, వర్తమానానికీ పోల్చి చూసుకుంటున్నారు."జవహర్‌లాల్ నెహ్రూ పట్ల పార్టీలో ఆరాధనా భావం పెరిగిపోతూ ఉంది. దీన్ని అరికట్టకపోతే ఆయన మరో సీజర్‌లా తయారయ్యే అవకాశం ఉంది. ఇది పార్టీ మనుగడకు ఎంత మాత్రం సరైనది కాదు" %--% చాణక్య.కలకత్తా నుండి వెలువడే ఒక పత్రికలో కలం పేరుతో నెహ్రూ తన మీద తనే విమర్శనాస్త్రాలు సంధించుకునే వాడు. నెహ్రూ అంటే గిట్టని వారెవరో రాస్తున్నారని అందరూ అనుకునేవారు 'చాణక్య'-అనేది ఆయన కలం పేరని ఎవరికీ తెలిసేది కాదు.

# రేపటి నుంచి వండర్‌లా ప్రత్యేక ఆఫర్




హైదరాబాద్ :

అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్ వండర్‌లా హాలిడేస్ పర్యాటకులను ఆకర్షించడానికి కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. హైదరాబాద్, కొచ్చీ, బెంగళూరులోని పార్కుల్లో ఫిబ్రవరి 24 నుండి 29వ తేదీ వరకు లీప్ వీక్ ఆఫర్‌నలో భాగంగా కేవలం రూ.929 ధరతో పార్క్‌లోకి ప్రవేశించవచ్చని పేర్కొంది. అదే విధంగా రూ.1,229తో పార్క్ టిక్కెట్, ఫుడ్‌తో కూడిన కాంబో టిక్కెట్‌లను కొనుగోలు చేసే అవకాశం కూడా అందిస్తున్నట్లు తెలిపింది.

# గెలాక్సీల్లో నూతన వన్ యుఐ 6.1 అప్‌డేట్

గూర్‌గావ్ :

సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ తన గెలాక్సీ ఫోన్లలో నూతన వన్ యుఐ 6.1 అప్‌డేట్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. ఈ ఆప్‌డేట్ గెలాక్సీ ఎస్ 23 సిరీస్, ఎస్ 23 ఎఫ్‌ఇ , జెడ్ ఫోల్డ్ 5, జెడ్ ఫ్లిప్ 5, టాబ్ ఎస్9 సిరీస్‌లలో అందుబాటులో ఉంటుందని తెలిపింది. దీన్ని మార్చి చివరి నుండి అందుబాటులోకి తెస్తున్నట్లు పేర్కొంది.




# కార్పొరేట్ల 'క్లాస్' మోసాలు

బిజినెస్ బ్యూరో :

భారత కార్పొరేట్ కంపెనీల ఆర్థిక మోసాలకు అవధుల్లేకుండా పోతున్నాయి. ముఖ్యంగా స్టార్టప్‌ల పేరుతో ప్రారంభమై దిగ్గజ సంస్థలుగా మారినటువంటి ఎడ్‌టెక్ సంస్థ బైజూస్, డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియం పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్ (పిపిబిఎల్) సంస్థల్లో ఇటీవల వెలుగు చూసిన మోసాలు నివ్వెరపరుస్తున్నాయి. ఏడాది క్రితం రూ.1.80 లక్షల కోట్ల విలువ చేసిన బైజూస్.. ఇప్పుడు రూ.20వేల కోట్ల దిగువకు పడిపోయింది. మరోవైపు శేఖర్ శర్మ వ్యవస్థాపకులుగా ఉన్న పిపిబిఎల్ తీవ్ర ఆర్థిక మోసాలకు పాల్పడిందని ఇటీవల ఆర్‌బిఐ వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో స్టాక్ మార్కెట్‌లో ఆ షేర్ భారీ పతనంతో ఇన్వెస్టర్లు లబోదిబోమంటున్నారు. ఈ మోసాలు దేశంలోని స్టార్టప్‌లకు అప్రతిష్ట తెచ్చిపెట్టాయి. ఈ రంగంలో కొత్త పెట్టుబడులపై ఆశలు సన్నగిల్లేలా చేశాయి. బైజూస్ వ్యవస్థాపకులు అనర్హులు అంటూ అందులో పెట్టుబడులు పెట్టిన అంతర్జాతీయ ఇన్వెస్టర్లు తీవ్రంగా మండిపడుతున్నారు.కంపెనీ బోర్డు సభ్యులను తొలగించి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు..

సంస్థ ఆర్థిక లావాదేవీలపై ఫోరెన్సిక్ అడిట్ చేపట్టాలని కోరారు. ఈ డిమాండ్లతో బెంగళూరులోని నేషనల్ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి)లో నలుగురు ఇన్వెస్టర్ల గ్రూపు పిటిషన్ దాఖలు చేసింది. దావా వేసిన ఇన్వెస్టర్లలో ప్రోసస్, జనరల్ అట్లాంటిక్, సోఫినా, పీక్ ఎక్స్‌వి ఉన్నాయి. వీరికి టైగర్, ఓల్ వెంచర్స్ వంటి వాటాదారుల మద్దతూ ఉంది. శుక్రవారం జరిగిన కంపెనీ అసాధారణ వార్షిక బోర్డు సమావేశానికి బైజూస్ వ్యవస్థాపకులు, సిఇఒ బైజూ రవీంద్రన్ సహా ఆయన కుటుంబ సభ్యులు హాజరు కాకపోవడం గమనార్హం. కంపెనీలో చోటు చేసుకుంటున్న వ్యవహారాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వారు కోర్టును ఆశ్రయించారు. బైజూస్ యాజమాన్యం వేధింపులు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు. అసాధారణ వార్షిక బోర్డు జరుగుతున్న రోజే ఎన్‌సిఎల్‌టిని ఇన్వెస్టర్ల గ్రూప్ ఆశ్రయించడంతో వారు బైజూస్ అంశాన్ని తీవ్రంగా తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. కంపెనీని నడిపించేందుకు సిఇఒ రవీంద్రన్ సహా ఇతర వ్యవస్థాపకులను అనర్హులుగా ప్రకటించాలని ఎన్‌సిఎల్‌టిని కోరారు. ఇటీవలే ముగిసిన రైట్స్ ఇష్యూను సైతం రద్దు చేయాలని అన్నారు. ఇన్వెస్టర్ల హక్కులకు భంగం కలిగించే ఎలాంటి కార్పొరేట్ చర్యలను కంపెనీ యాజమాన్యం తీసుకోకుండా నిలువరించాలని సూచించారు. వ్యవస్థాపకుల ఆర్థిక అవకతవకల వల్ల కంపెనీ అనుబంధ విభాగమైన ఆకాశ్‌పై నియంత్రణ కోల్పోతున్నామని ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తంచేశారు. మరోవైపు బైజూస్ ఆల్ఫా దివాలా దశకు చేరుకుందని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా కార్పొరేట్ పాలనాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. సింగపూర్‌కు చెందిన నార్త్‌వెస్ట్ ఎడ్యుకేషన్ కంపెనీ కొనుగోలు విషయంలో అనధికారిక కార్పొరేట్ చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. మరోవైపు పేటియం పేమెంట్ బ్యాంక్ సేవలు మార్చి 15 తర్వాత దాదాపుగా పూర్తిగా నిలిచిపోనున్నాయి. ఈ సంస్థలో భారీ మొత్తాల్లో మనీలాండరింగ్ జరిగిందని ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో ఇటీవల ఆ సంస్థపై ఆర్‌బిఐ వేటు వేసిన విషయం తెలిసిందే. పిపిబిఎల్ ద్వారా వందల కోట్ల రూపాయల సందేహాస్పద లావాదేవీలు జరిగాయి. లక్షల సంఖ్యలో తప్పుడు కెవైసి ఖాతాలు, కొన్ని వేల సందర్భాల్లోనూ ఒకే పాన్ కార్డును బహుళ ఖాతాలను తెరవడానికి ఉపయోగించింది. పేటియం పేమెంట్ బ్యాంక్‌లో 2021లోనే తీవ్రమైన కెవైసి, యాంటీ మనీ లాండరింగ్ ఉల్లంఘనలను గుర్తించి.. ఆర్‌బిఐ హెచ్చరించినప్పటికీ ఆ సంస్థ యాజమాన్యం పెడ చెవిన పెట్టింది. పేటియం ఆర్థిక మోసాలపై పరిణామాలపై ఇడి విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. బైజూస్, పేటియంల్లో ఫోరెన్సిక్ ఆడిట్‌లు చాలా కాలం క్రితమే జరిగి ఉండాల్సిందని నిపుణులు అంటున్నారు. రెగ్యులేటరీ సంస్థల నిర్లక్ష్యం ఫలితంగా భారీ తొలగింపులు, ఆర్థిక నష్టాలు, చట్టపరమైన సవాళ్లతో సహా పారదర్శకత కలిగిన స్టార్టప్‌లు గడ్డుకాలాన్ని ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బైజూ రవీంద్రన్, శేఖర్ శర్మ లాంటి ఒక వ్యక్తిని కీర్తించి పెట్టుబడులు కుమ్మరించే వారికి ఇవో పెద్ద గుణ పాఠాలుగా చెప్పొచ్చని అభిప్రాయపడుతున్నారు.




# నాలుగు వేల పైగా కియా కార్లలో లోపాలు



న్యూఢిల్లీ :

కియా ఇండియా తన నాలుగు వేల పైగా సెల్టోస్ ఎస్‌యువి కార్లలో లోపాలు ఉన్నట్లు గుర్తించింది. 4,358 యూనిట్ల సివిటి వర్షన్ కార్లను రీకాల్ చేస్తున్నట్లు కియా ఇండియా శుక్రవారం తెలిపింది. వీటిలోని ఎలక్ట్రానిక్ ఆయిల్ పంప్ కంట్రోలర్‌లో లోపాలు ఉన్నట్లు గుర్తించింది. దీన్ని మార్చేందుకు రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. గతేడాది ఫిబ్రవరి 28 నుంచి జులై 13 మధ్య తయారైన సివిటి వర్షన్ కార్లను రీకాల్ చేస్తున్నామని వెల్లడించింది. వీటిని స్వచ్ఛందంగా రీకాల్ చేస్తున్నామని, ఉచితంగా ఎలక్ట్రానిక్ ఆయిల్ పంప్ కంట్రోలర్‌ను మార్చి ఇవ్వనున్నట్లు పేర్కొంది.

# ఇలువియాకు ఫైర్‌సైడ్ వెంచర్స్ నిధులు




న్యూఢిల్లీ :

ఫైర్‌సైడ్ వెంచర్స్, మల్టీప్లై వెంచర్స్ నుంచి సిరీస్ ఎ ఫండింగ్‌లో నిధులు సమీకరించినట్లు ప్రొఫెషనల్ హెయిర్‌కేర్ స్టార్టప్ ఇలువియా తెలిపింది. ఈ నిధులను ఉద్యోగుల నియామకాలు, పరిశోధన, అభివృద్ధిని పెంపొందించడం, బ్రాండ్ మార్కెటింగ్ విస్తరణకు ఉపయోగించనున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. కాగా ఎంత మొత్తం నిధులను సమీకరించిందనే విషయాన్ని వెల్లడించలేదు.

# బాలింతలకు కిట్స్ పంపిణీ..

**- 40 మందికి కేంబ్రిడ్జి స్కూల్ కిట్ల అందజేత..**

**- - పాఠశాల యాజమాన్యాన్ని అభినందించిన ఆసుపత్రి సూపరిండెంట్**





**అందోలు, అక్షిత ప్రతినిధి :**

జోగిపేట కేంబ్రిడ్జి పాఠశాల ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉన్న బాలింతలకు శనివారం బేబీ మల్టీపర్పస్ స్ప్రే లను, బేబీ పేసిపియర్, ఫీడింగ్ బాటిల్ క్లీనర్ పంపిణీ చేశారు. హాస్పటల్ ఉన్న 40 మంది బాలింతలకు కిట్స్ లను అందజేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద బాలింతలు తమ బిడ్డలకు ఉపయోగపడే వస్తువులను అందజేయాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఏటా పాఠశాల ఆధ్వర్యంలో గ్రామీణ పేదల అవసరాల కోసం వివిధ సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్టు వారు గుర్తు చేశారు. సేవా కార్యక్రమాలను చేపట్టడంలో ఆ పాఠశాల యాజమాన్యం తమవంతుగా అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లు డాక్టర్ తేజ, నర్సింగ్ సూపరిండెంట్ బెర్న మ్మలు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట కేంబ్రిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ ఏ .విష్ణువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు ,డైరెక్టర్ వి. గోపాల్ రెడ్డి, ఇంచార్జ్ హెడ్ నర్స్ స్నుగుణమ్మ, ఫార్మసిస్ట్ నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి ఐసి టి సి కౌన్సిలర్ నరసింహులతో పాటు విద్యార్థిని ఏ .వేద శ్రీరెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతునికుటుంబాన్నిపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**వేములపల్లి అక్షిత ప్రతినిధి:**

మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన కోలా యాదయ్య(40)గతకొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ నాయకులద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమో తు భాస్కర్ రావు పార్థివ దేహాన్నిసందర్శించిపూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులనుపరామర్శించిప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పేరాల కృపాకర్ రావు,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోలా పాపయ్య పాల్గొన్నారు.

# ఆ లోపంతోనే పటాన్‌చెరు అభివృద్ధి చెందలేదు

**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

పాలకుల చిత్తశుద్ధి లోపంతోనే ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం పఠాన్ చెరు ఏలాంటి అభివృద్ధి చెందలేదని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘుందన్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లా డుతూ... ఈదుల నాగులపల్లిలో రైల్వే టెర్మినల్ భూసే కరణ వద్దే ఆగిపోవటం



విచారకరమన్నారు. 153 కిలో మీటర్ల రింగ్ రోడ్డు నిర్మాణం సాధ్యమైనా కొల్లూరు వద్ద కిలోమీటర్ సర్వీస్ రోడ్డును ఇవ్వలేకపోవటం బాధాకర మన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి రియల్ ఎస్టేట్ మీద ఉన్న ప్రేమ సర్వీస్ రోడ్డు నిర్మాణం పై లేదని మండిపడ్డారు. పటాన్ చెరులో గొప్ప లాండ్ బ్యాంకు ఉన్నా ఐటి సెజ్ అభివృద్ధి చేయలేదన్నారు. లక్డారంలో క్రషర్లు రూపంలో గుట్టలను, కొండలను కరి గించేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకే ప్రజలు పట్టం కడతారని రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# కాసులిస్తేనే ఫైల్ కదిలేది

మొదటి పేజీ తరువాయి

వాటన్నింటికి కూడా ఎన్నికల కమీషన్ ఖర్చు చేస్తుంది. ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన ప్రత్యేక పరిస్థితుల్లో ఎంతటిఖర్చునైనా చేస్తుంది.ఎన్నికల కమీషన్ లో సహజంగానే పూర్తిస్థాయి ఉద్యోగుల సంఖ్య తక్కువ. ఆయా ఎన్నికల ప్రక్రియను పురస్కరించుకుని ఎన్నికల విధులను నిర్వర్తించేందుకు సెక్రటేరియేట్, రెవిన్యూ, జీఏడి తదితర శాఖల నుంచి డిప్యూటేషన్ ప్రాతిపదికన ఉద్యోగులు, సిబ్బందిని నియమిస్తారు. ఎన్నికల విధులు నిర్వర్తించినందుకు గాను ఆయా ఉద్యోగులకు రెగ్యులర్ జీతంతో పాటు అదనంగా జీతాన్ని ఎన్నికల కమీషన్ చెల్లిస్తుంది. ఇదే అదునుగా భావించిన ఎన్నికల కమీషన్ లో డ్రాయింగ్ ఆఫీసర్ చక్రం తిప్పారు. 2023 నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని విధులు నిర్వర్తించకుండానే సుమారు 20 నుంచి 30 మందికి పైగానే డబ్బులు చెల్లించారట. పనిచేయకున్నా పర్వాలేదు... ఆయా అధికారుల పేర్లుఇస్తే చాలు...వారికి డబ్బులిచ్చేశారు... ఎన్నికల విధుల్లో ఎంతమంది వనిచేశారు ? ఎంతకాలం పనిచేశారు? తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఆయా వివరాలకు అనుగుణంగా ఇసీ డ్రాయింగ్ ఆఫీసర్ నిర్ధారించుకుని ఆర్థిక శాఖకు నివేదిస్తారు. ఇక ఆయా అధికారుల జీతాల అకౌంట్లలోకి డబ్బు వచ్చి చేరుతుంది. విధులు చేపట్టకుండానే వచ్చిన జీత భత్యాల్లో నీకింత నాకింత అన్న చందంగా జీఏడి అధికారితో పాటు ఇసీలో డ్రాయింగ్ ఆఫీసర్లు కలిసి అక్రమ కాసుల దందాను పక్కాగా చేపట్టి సఫలీకృతులయ్యారు. ఈ తంతగమంతా ఆనోటా ఈ నోటా నుంచి ఏకంగా సీఏంఓకు ఫిర్యాదుల



రూపంలో వెల్లువెత్తాయి. తీగలాగితే డొంక కదిలిన చందంగా జీతభత్యాలకు తోడు అన్నింటా అవినీతి రాజ్యమేలుతుందన్న నివ్వెరపోయే వాస్తవాలు వెలుగు చూశాయి. స్టేషనరీ, పబ్లిసిటీ, పేపర్, టీవి యాడ్స్, హోర్డింగ్ తదితర వాటిల్లోనూ అదనపు బిల్లులను జోడించినట్లు కాజేసినట్లు సమాచారం. ఆయా బిల్లుల స్థాయిని బట్టి ముట్టజెప్పకపోతే బిల్లుల విడుదల ఊసే ఉండదు. అది నెలల తరబడి తచ్చాడుతూ వేచి ఉండాల్సిందే. చిన్న చిన్న బిల్లులు కూడా విడుదల చేయడంలో అలక్ష్యం వహిస్తూ నాలుగు నెలల నుంచి తచ్చాడుతున్న పరిస్థితి. కాసులిస్తే... ఫైల్ వెంటనే పరుగులు పెడుతుంది. లేకుంటే బడ్జెట్ లేదన్న సాకుతో కాలయాపన చేస్తూ... ఇక చేసేదేమిలేక కాసులిచ్చి బిల్లులను విడుదల చేయించుకుంటున్నట్లు సమాచారం. ఈ సీట్లోకి నేను ఊరికే రాలే... లంచమిచ్చే ఈ సీట్లోకి వచ్చా... అదంతా సంపాదించుకోవాలి కదా... ఎలక్షన్ అంటే కలెక్షన్ ను తలపించేలా బహిరంగగానే ఇసీ అధికారులు చేస్తున్న వ్యాఖ్య లు అక్రమార్జనకు ఎంతకు బరితెగించారన్న విషయం తేట తెల్లమవుతుంది. వివిధ పనుల నిమిత్తం ఎన్నికల కార్యాలయానికి వెళ్లిన పత్రి ఒక్కరికి అక్కడి అధికారుల వింత వివర్తన విస్మయం కల్గించక మానదు. ప్రతి దరఖాస్తు ఆయా అధికా రుల ప్రమేయంతో వెళ్తే... సరేసరి. లేకుంటే దేవుడు వరమిచ్చినా... పూజారి కరుణించని పరిస్థితి ఇసీలో చోటుచేసుకుంటుంది. ఎవరైనా నేరుగా చీఫ్ ఎలక్షన్ అధికారితో ఫార్వార్డ్ చేయించుకున్నప్పటికి ఈ అధికారులు ఏదో సాకు చెప్పి చివరి అంఖంలోనైనా వాటికి చోటివ్వరు. ఆయా అధికారులు తలచుకుంటే తిమ్మిని బమ్మిని చేసి ఎలాగైనా ఉన్నతాధికారులను ఒప్పించి తమ తమ ఫైల్స్ ను ముందుకు తీసుకెళ్తారు. వివిధ అంశాల్లో ఏళ్లతరబడి తిష్టవేసి ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని ఎంజాయి చేస్తునోళ్లకు సైతం కొరకరాని కొయ్యను తలపిస్తుంది. మరో రెండు మూడు నెలల్లోనే లోక్ సభ ఎన్నికలు సమీపించి ఉండగా సమగ్రంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కమీషన్ లో చోటుచేసుకున్న ఫిర్యాదుల పరంపరపై విజిలెన్స్ ఆరా మొదలెట్టింది. ఏఏ అంశాలపై విచారిస్తారో? అక్రమ దందాకు తెరలేపిన అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో? విచారణ ఎలా సాగుతుందో? ఎన్నికల కమీషన్ ప్రతిష్టకు భంగం కల్గించిన... విశ్వసనీయతకు మచ్చ తెచ్చిన అధికారులపై ఎలా కొరడా ఝులిపిస్తారో? ప్రక్షాళన ఎలా చేస్తారో ? వేచి చూడాల్సిందే.

# సంత్ సేవాలాల్ మార్గం అనుసరణీయం...ఎమ్మెల్యే బిఎల్ఆర్

## గిరిజనుల ఆటపాటలతో భారీ ర్యాలీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**









గిరిజనుల ఆరాధ దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గంలో నడవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 జయంతి ఉత్సవాలలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి ఆర్డిఓ కార్యాలయం, పోస్ట్ ఆఫీస్, రాజీవ్ చౌక్, ఆర్టీసీ బస్టాండ్, తెలంగాణ చౌరస్తా మీదుగా ఎన్ఎస్పి క్యాంపు లోని సంత్ సేవాలాల్ భవన్ మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్య నాయక్ భవన్ వరకు సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఆటపాటలతో నృత్యాలు చేస్తూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు తండా నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. మహా భగ్ బండారు కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎల్ ఆర్, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రరాంచందర్ నాయక్ లు మాట్లాడుతూ ఉత్తమ సమాజ స్థాపకుడు సంత్ సేవాలాల్ అని సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలన్నారు. గురు కోయల్ రమేష్ మహారాజ్ మాట్లాడుతూ గిరిజనులంతా ఏకతాటిపై నడిచి సేవాలాల్ ఆశయాలను ఆచరణలో అమలు చేయాలన్నారు. ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ దైవం సంత్ సేవాలాల్ అన్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ధైర్య సహాసాలకు ప్రతీకగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ బంజారా గిరిజనులకు ఆదర్శమన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన బాటలో గిరిజన యువత నడవాలన్నారు.కార్యక్రమంలో దామరచర్ల ఎంపీపీ నందిని రవితేజ, డిటిడబ్లుఓ రాజ్ కుమార్, టిపిసిసి సభ్యులు చిరుమరి కృష్ణయ్య, తహసిల్దార్ హరిబాబు, ఆర్ఐ సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు దేశిడీ శేఖర్రెడ్డి, రవి నాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, రామకృష్ణ, బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రతన్ సింగ్ నాయక్, మాజీ సర్పంచులు నాగునాయక్, ఉషానాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సిద్దునాయక్, ఎంఇఓ మాలోతు బాలాజీనాయక్, మంగ్యా నాయక్, వెంకన్న, భీమ్లా నాయక్, బాలునాయక్, లక్ష్మణ్ నాయక్, గోపినాయక్, ఎల్ఐసి నాయకులు భీమ్లా నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, మాజీ వైస్ ఎంపీపీ బాలునాయక్, ఎస్బిఐ మేనేజర్ నాణిక్యనాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సైదులు నాయక్, ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పరాంగి రాము, బాలాజీనాయక్, అంజిరెడ్డి, మోహన్ నాయక్, మాన్యనాయక్, భాస్కర్ నాయక్, మురళి ముదిరాజ్, డివైఎఫ్ఐ నేతలు రవినాయక్ నాగునాయక్, కృష్ణా నాయక్, హరి నాయక్, మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, అర్జున్, సీపీఐ నాయకులు లింగానాయక్, మంగానాయక్, డాక్లా నాయక్, పాల్గొన్నారు.

# 317 జీవో పై సబ్‌కమిటీ వేసిన ప్రభుత్వం..

**- కమిటీ చైర్మన్‌గా మంత్రి దామోదర్ రాజనర్సింహ..**

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**



**అందోలు, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ట్రెజరీ నుంచి జీతం అందుకుంటున్న సిబ్బంది ఎదుర్కొంటున్న జీవో 317 సమస్యలపై స్టడీ చేసి పరిష్కార మార్గాలను సూచించేలా ప్రభుత్వం శనివారం మంత్రివర్గ ఉప సంఘంను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి శాంతాకుమారి జీవో (నెం. 292)ను జారీ చేసింది. కమిటీకి చైర్మన్‌గా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహను చైర్మన్‌గా ఈ కమిటీలో మరో ఇద్దరు మంత్రులు దుద్దిళ్ళ శ్రీధరాబాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా నియమించారు. జీవో 317తో తలెత్తిన సమస్యలు, ఉద్యోగులు%--% ఉపాధ్యాయుల అభిప్రాయాలు, గతంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనలు, ఇకపైన సమస్యలను అధిగమించడానికి తీసుకోవాల్సిన చర్యలు.. ఇలాంటి అనేక అంశాలను స్టడీ చేసి తగిన సిఫారసులతో పాటు నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీకి సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి కన్వీనర్ గా వ్యవహరించనున్నారు. ఈ కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చే నివేదికకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

# 'ఐక్యత'తో విలువల పాఠం

ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు మానవీయ విలువలు నేర్పిస్తే వారు మంచి పౌరులుగా రూపొందుతారు. విద్యాలయాల్లో అలాంటి ప్రయత్నం చేయటం ద్వారా విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత, విలువలపై అవగాహన పెరుగుతాయి అంటున్నారు ఐక్యతా నేషనల్ ఫౌండేషన్ బాధ్యులు. పశ్చిమ గోదావరి జిల్లా కోపల్లె హైస్కూలులో పిల్లల్లో పరివర్తన తీసుకురావటానికి కృషి చేస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం కోపల్లె గ్రామంలోని మంతెన దుర్గరాజు రాజయమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు యలమర్తి శ్రీనివాసాచారి మదిలో వచ్చిన ఆలోచనే ఐక్యతా విభాగం. ఆయన తన ఆలోచనను మరికొందరితో పంచుకోగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసి అవార్డులు, పురస్కారాలు పొందిన కొందరు పెద్దలు తోడయ్యారు. ఐక్యతా పౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థి స్థాయి నుంచి పిల్లలకు మానవీయ విలువలు నేర్పించాలన్న తలంపుతో మహాత్మాగాంధీ, అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఐక్యత నేషనల్ ఫౌండేషన్ ఏర్పడింది. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అవార్డులు సాధించిన ఉపాధ్యాయులు 18 సభ్యులతో 2022లో దీనిని ఏర్పాటు చేశారు. మొట్టమొదట ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వి.రమణ దీనిని ప్రారంభించారు. 6 నుంచి 9 తరగతులు చదువుతున్న 33 మంది విద్యార్థులకు భాగస్వామ్యం కల్పించారు. అధికారుల అనుమతితో 2022 బాలల దినోత్సవం నుంచి ఈ కార్యక్రమాన్ని ఆచరణలోకి తెచ్చారు. ఈ బృందంలోని విద్యార్థుల కార్యకలాపాలు స్ఫూర్తిదాయకంగా ఉండటంతో ఇతర పాఠశాలల్లోనూ అమలుకు పూనుకున్నారు.

### సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం

కోపల్లె మంతెన దుర్గరాజు– రాజయమ్మ హైస్కూల్లో ఇటీవల పద్మభూషణ్ సుధామూర్తి పేరున గ్రూపు ప్రారంభించారు. వారు సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రలేఖనం, మట్టి బొమ్మల తయారీ, గ్రీటింగ్స్ తయారీ తదితర అంశాలపై పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేస్తున్నారు. తెలుగు భాషా దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, గురుపూజోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు, ప్రకృతి సేవ, సంరక్షణ కార్యక్రమాలు, మానవీయ విలువల అవగాహన కార్యక్రమాలు సాగుతాయి. ప్రతి ఆదివారం గ్రూపు సభ్యులైన విద్యార్థులు తమ గ్రామాల్లో సేవా కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులు, పెద్దలకు పండ్లు పంపిణీ చేస్తున్నారు. పర్యావరణం, ప్లాస్టిక్ నిషేధం, నేత్రదానం తదితర అంశాలపై ప్రచారం చేస్తున్నారు. పెద అమిరం, వాంద్రం, కోపల్లె, జక్కరం గ్రామాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి.

### ఆటపాటల్లోనూ ప్రావీణ్యత

ఈ గ్రూపుల్లోని విద్యార్థులు చదువుతో పాటుగా ఆటపాటలు, కథలు చెప్పటం, నాటికలు, ఏకాపాత్రాభినయం తదితర సాంస్కృతిక అంశాలు ప్రదర్శిస్తారు. పరిశుభ్రత, మొక్కల పెంపకంలో భాగస్వాములవుతారు. సెలవు రోజుల్లో యోగా, ధ్యానం, సంగీతం, నృత్యం వంటి అంశాల్లో నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. బృంద నాయకత్వ బాధ్యతలను ప్రతి నెలా ఓ విద్యార్థికి అప్పగిస్తారు. వారు అందించే సేవల ఆధారంగా ఉత్తమ నాయకత్వ, సేవా క్రమశిక్షణ, అభ్యసన, నిజాయితీ విభాగాల్లో తల్లిదండ్రులు, ప్రముఖుల సమక్షంలో బహుమతులు అందిస్తున్నారు. తద్వారా విద్యార్థుల్లో మరింత ఆసక్తి కలుగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు.

### విలువలు నేర్పేందుకే

ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందాను. మానవతా విలువలు నేటి సమాజంలో తక్కువగా ఉండటాన్ని గమనించాం. మా వంతుగా విలువలను పెంపొందించే కృషిని చేస్తున్నాం. ఆరో తరగతి నుంచే పిల్లలకు విలువల గురించి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



### 'ఐక్యత' మంచి ఆలోచన

ప్రేమ, కృతజ్ఞతా జ్ఞానం, నిజాయితీ, సేవ, గౌరవం %ా% ఇవన్నీ కూడా విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నేర్పించాలి. ఐక్యతా ఫౌండేషన్‌లో ఉండే వారికి ప్రకృతి సేవ, దేశభక్తి, వృద్ధులకు సహాయం చేయటం, కళల్లో ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.

పిల్లల్లో పరివర్తన గుర్తించాం

మన సంస్కృతి, సాంప్రదాయాలు, సమాజ స్థితిగతులపై భావితరానికి అవగాహన కల్పించేందుకు ఐక్యత కమిటీ కృషి చేస్తోంది. సమాజం కోసం ఏం చేయాలో విద్యార్థులకు తెలియజేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం. అనుకూల సానుకూల ధోరణితో సాగే ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మార్పు వస్తోంది.

### క్రమశిక్షణకు ప్రాధాన్యం

ఐక్యత పేరులోనే ఎంతో శక్తి ఉంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందిస్తున్నాం. సామాజిక బాధ్యత పెంపొందిస్తున్నాం.

### బాధ్యతలు తెలిశాయి

ఐక్యతా పౌండేషన్ ద్వారా మాకు మంచితనం, నైతిక విలువల గురించి తెలియజేస్తున్నారు. సమాజం పట్ల ఎలా బాధ్యతగా వ్యవహరించాలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రకృతి, పర్యావరణ సంరక్షణ మొదలైనవి నేర్పుతున్నారు.

# ఆహా! ఏమి రుచి.. తినరా మై మరచి

## రూ.20కే ప్లేట్‌మీల్స్ కేరాఫ్ 'మన భోజనశాల'

చక్కటి, చిక్కటి పోషకాలతో కూడిన ఆహార పదార్థాలు కొవ్వులను పెంచని భోజనం.. షడ్రుచులను మైమరిపించేలా భోజనం.. కూరలు.. పచ్చళ్లు అంతా ఆర్గానిక్ పద్ధతులతో పండించిన బియ్యం, కూరగాయలతో ఘుమఘులాడించే వంటలు 'ఆహా! ఏమి రుచి..తినరా మైమరచి' అన్న పద్ధతుల్లో రుచికరమైన వంటకాలు 'మన భోజనశాల'లో ప్రత్యేకం. ఇక్కడ శుచి, శుభ్రతకు కూడా పెద్దపీట వేస్తారు. అంతా హై టెక్నాలజీతో, హైజెనిక్ ఫుడ్ ఇక్కడ ప్రత్యేకం. పోషకాలు ఎక్కడా వృథా పోనివ్వకుండా ఆహార పదార్థాల్లోనే ఉండేలా ఇక్కడ వంటకాల్లో మరో ప్రత్యేకత. వంట, తయారీ, కూరగాయలు కోయటం, తరగటం వంటి వాటికి యంత్రాలను ఉపయోగిస్తారు. విజయవాడ నగరానికి అనునిత్యం వివిధ పనులపై దూరప్రాంతాల నుంచి ప్రతిరోజూ సుమారు 2.50 లక్షల మంది వరకూ వచ్చి వెళ్తుంటారు. ఇలాంటి వారిలో కొందరికైనా క్షుద్బాధను తీర్చటంలో విజయవాడలోని 'మన భోజనశాల' కృషి చేస్తోంది..




సాధారణంగా విజయవాడలో భోజనం చేయాలంటే హెూటళ్లలో రూ.80 నుంచి నాణ్యతను బట్టి రూ.250 వరకూ ఉంది. ఈరోజుల్లో రూ.20కు ప్లేటు ఇడ్లీ కూడా రాని పరిస్థితి! టీ, కాఫీ కూడా రూ.20 పెడితే గాని దొరకటం కష్టంగా మారింది. భోజనానికి ఇంత డిమాండ్ ఉన్న పరిస్థితుల్లో విజయవాడకు చెందిన ఈశ్వర్ ఛారిటీస్ ఆధ్వర్యంలో నగరంలోని శిఖామణి సెంటరు (బ్లోసమ్ ఆసుపత్రిని ఆనుకుని, బందరు రోడ్డులో పశువుల ఆసుపత్రి సిగల్‌కు ఎదురు రోడ్డులో) 'మన భోజనశాల'ను నిర్వహిస్తున్నారు. రూ.20కే ప్లేట్‌మీల్స్ (అయినా కడుపునిండా అన్నం పెడుతున్నారు) పెట్టే భోజనశాల ఉంది. ప్రతిరోజూ ఇక్కడికి వందలాది మంది వచ్చి ఎంచక్కా కడుపు నిండా భోజనం చేసి తమ పనులు హాయిగా చేసుకుంటున్నారు.

సేవాభావంతో%ా%ఉద్యోగం,

వ్యాపారరంగంలో పనిచేసి ఆ తర్వాత తమకున్న సంపాదనలో ఎంతో కొంత సేవ చేయాలనే భావనతో ఇద్దరు స్నేహితులైన సాక్షి ఆదినారాయణ, ఆయన మిత్రుడు ఈశ్వరరావు 'ఈశ్వర్ ఛారిటీస్' ఏర్పాటు చేసి 'మన భోజనశాల'ను నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ 500 మంది వరకూ భోజనాన్ని రూ.20కే అందిస్తున్నారు. ఇక్కడ తయారు చేసే భోజనానికి ప్లేట్ ఒక్కింటికి రూ.60 వరకూ అవుతోంది. అయినా రూ.40ని నిర్వాహకులు భరిస్తూ రకరకాల ఐటమ్స్‌తో నాణ్యమైన, వేడివేడి భోజనాన్ని కదుపు నిండా పెదుతున్నారు. ఎవరూ అర్ధాకలి, ఆకలితో అలమటించకూడదనే లక్ష్యంతో అందిస్తున్నారు.– యడవల్లి శ్రీనివాసరావు



## మెనూ ఇలా

సొంత భవనమే కావటంతో దానిలో సేవాభావంతో ఉన్న ఐదుగురు ఉద్యోగులను ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకూ కొనసాగుతుంది. ఉదయం 8 గంటల నుంచే పని ప్రారంభించి భోజనాన్ని తయారు చేస్తారు. భోజనంలో రెండు, మూడు రకాల కూరలు, ఒక కప్పు అన్నం (500 గ్రాములు), సాంబారు, మజ్జిగ ఇస్తారు. ఏదో ఒకటి రోటి పచ్చడి కూడా ఉంటుంది. మంచి రుచి కోసం వాము కలిపిన పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు కూడా అందజేస్తారు.



## యాజమాన్యానికి అభినందనలు

అడిగిన వారికి కాదనకుండా చక్కటి భోజనాన్ని తిన్నంత పెడుతున్నారు. ఇక్కడ సిబ్బంది చేసే సర్వీస్ కూడా చాలా చక్కగా ఉంది. శుభ్రత, పరిశుభ్రత చాలా బాగుంది. నాణ్యమైన బియ్యంతో వండిన అన్నం, వేడివేడిగా తాజా కూరగాయలతో చేసిన కూరలు, మజ్జిగా, పచ్చళ్లు అన్నీ చక్కగా ఉన్నాయి. నేను తృప్తిగా తినకలిగిన మోతాదులో తినేశా. తక్కువ ఖర్చుతో క్వాలిటీ ఫుడ్ ఇస్తున్న యాజమాన్యానికి ధన్యవాదాలు



## ఆ పన్నుల ఆకలి తీర్చటమే ధ్యేయం

కులం, మతం, రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేకుండా సేవాభావంతోనే మన భోజనశాలను ఏర్పాటుచేశాం. నా మిత్రుడు ఈశ్వరరావు, నేనూ కలిసి నిర్వహిస్తున్నాం. 2022 దసరాకు ప్రారంభించాం. నాటి నుంచి నేటి వరకూ రూ.20కే ప్లేట్‌మీల్స్‌ను అందిస్తున్నాం. అత్యంత క్వాలిటీ ఫుడ్‌ను అందించటమే మా లక్ష్యం. వీలైనంత మందికి నాణ్యమైన ఇంటి భోజనం అందించటమే మా లక్ష్యం. అందుకే రెండు మూడేళ్ల క్రితంనాటి పాత బియ్యాన్ని వాడుతున్నాం. తద్వారా అన్నం మంచి క్వాలిటీగా వస్తుంది. ప్రతిరోజూ 10 రకాల కూరగాయలను వినియోగిస్తున్నాం. వాటిలో 10 రకాల దినుసులను వాడుతుంటాం. కూరలు, చెట్నీలు, సాంబారు, రసం, మజ్జిగ ఇలా మేము ఇచ్చే అన్ని ఆహార పదార్థాలు అత్యంత క్వాలిటీతో ఉంటాయి. సాక్షి ఆదినారాయణ, మన భోజనశాల నిర్వాహకులు

## పోషకాలతో కూడిన ఆహారం

హెూటల్‌లో భోజనం తినాలంటే రూ.100 వరకూ చెల్లించాలి. అందులోనే మరింత నాణ్యమైన భోజనం కావాలంటే ఇంకా ఎక్కువ మొత్తం కావాలి. నిత్యం వివిధ పనులపై నగరానికి వచ్చే నా లాంటి వారు చాలామంది ఉంటారు. చాలా రద్దీ ప్రదేశంలో ఇలాంటి భోజనశాల ఉండటం పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు. –మద్దాలి శ్రీనివాస్, కోలవెన్ను, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా

సేవల్లో ఆనందం..పొందుతున్నాం

ప్రతిరోజూ మావంతుగా సేవాభావంతో కొంతమందికైనా భోజనాన్ని పెట్టగలుగుతున్నాం. రేటు తక్కువైనా ఆహారం ఎక్కువగా అందించటంతోపాటు శుభ్రత విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటాం. వంట సామగ్రితోపాటు సర్వింగ్ ప్లేట్లు అన్నీ కూడా వేడినీటితో అత్యంత శుభ్రంగా ఎప్పటికప్పుడు కడిగిచ్చేస్తుంటాం. ఇంట్లో ఏ విధంగా వండుతామో అదే పద్ధతిలో ఇక్కడా వంటలు తయారు చేయిస్తున్నాం.



7
హైదరాబాద్
ఆదివారం, 25 ఫిబ్రవరి 2024
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# అమ్మాయిలు.. అమ్మాయిలే!

టీనేజ్ చాలా సంక్లిష్టమైన దశ. కానీ ఆ మలుపులో పిల్లల్ని అర్థం చేసుకునేదెవరు, మనోభావాలను పట్టించుకునేదెవరు? ఒకప్పుడైతే వయసు ఎలా వచ్చిందో, ఎలా వెళ్లిందో కూడా తెలియని పరిస్థితి. ఇప్పుడలా కాదు. పిల్లలు ఎన్నో చూస్తున్నారు, తెలుసుకుంటున్నారు. అన్నిటికీ మించి తమకేం కావాలనే స్పష్టత ఉంటున్నది. ఈ అంశాన్ని ఎత్తి చూపే చిత్రమే ఔఅశ్రీశ్రీ దీవ ఆ ఇతివృత్తం నచ్చేసి.. నటి రిచా చద్దా నిర్మాతగా వ్యవహరించారు. ఎక్కువశాతం మహిళలే పనిచేసిన ఈ చిత్రానికి శుచి తలాటి దర్శకురాలు. అమెరికాలో జరిగిన సండాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమా ఆడియన్స్ అవార్డు గెలుచుకొంది. నాయికగా నటించిన ప్రీతి పాణిగ్రాహి ప్రత్యేక పురస్కారాన్ని అందుకొన్నది. ఈ సందర్భంగా ప్రీతి గురించి చెప్పుకోవాల్సిందే. 22 ఏండ్ల ఈ యువతి.. పదహారేండ్ల అమ్మాయిలా నటించి మెప్పించింది. టీనేజర్ల ఉద్వేగాల గురించి బోల్డ్‌గా చర్చించిన ఈ చిత్రంలో నటించేందుకు మొదట్లో కాస్త ఇబ్బందిగా అనిపించిందట.







# మా సినిమాకు పిల్లలు రావొద్దు..

తమ సినిమాకి 'ఏ' సర్టిఫికెట్ రావడంపై 'తంత్ర' మూవీ టీమ్ స్పందించారు. మా సినిమాకు పిల్లలు రావద్దని హెచ్చరిస్తూ స్వయంగా చిత్రబృందమే పోస్టర్‌ని విడుదల చేయడం విశేషం. అనన్య నాగళ్ల ప్రధాన భూమిక పోషించిన ఈ హారర్ చిత్రంలో ధనుష్ రఘుముద్రి ఆమెకు జోడీగా నటించాడు. శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకుడు. నరేష్‌బాబు పి., రవి చైతన్య నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయని, సినిమాపై అంచనాలు పెంచాయని చిత్రబృందం తెలిపింది. అతి త్వరలో ట్రైలర్‌ని, త్వరలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్, కుశాలిని ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: సాయిరామ్ ఉదయ్, విజయభాస్కర్ సద్దాల, సంగీతం: ఆర్.ఆర్.ధృవన్.



# ఫ్యామిలీస్టార్ సందడి షురూ?

కొన్ని సినిమాలు విడుదలకు ముందే ఆసక్తిని రేకెత్తిస్తూ వుంటాయి. అలాంటి సినిమానే విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీస్టార్'. ఈ సినిమాపై ఇంత హైప్ రావడానికి కారణం 'గీతగోవిందం' సినిమానే అని చెప్పాలి. విజయ్ దేవరకొండ హీరోగా పరశురామ్ తెరకెక్కించిన ఆ సినిమా అప్పటివరకూ దేవరకొండపై ఉన్న 'అర్జున్‌రెడ్డి' ఇమేజ్‌ని పూర్తిగా మార్చేసింది. ఓ కొత్త విజయ్‌ని తెరపై ఆవిష్కరించింది.

రష్మిక మందన గ్లామర్ ఫోటో షూట్..

# కాంగ్రెస్ అంటేనే ప్రజల ప్రభుత్వం

27న ప్రియాంక చే 500 గ్యాస్ ,200 యూనిట్ల కరెంటు ఫ్రీ పథకం అమలు

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు

నక్కగూడెం లిఫ్ట్ ద్వారా 3200 ఎకరాలకు సాగునీరు

పదేళ్ల నుండి గత ప్రభుత్వం లిఫ్ట్ లను పట్టించుకోలేదు

రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి

గత ప్రభుత్వం రోడ్లు లిఫ్ట్ విషయంలో నిర్లక్ష్యంతో వ్యవహరించారు

20 కోట్లతో లింగగిరి యాతవాకిళ్ళ రోడ్డు మంజూరు

20 కోట్లతో దొండపాడు రాంపురం ఎక్స్ రోడ్డుకు నిధులు

ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి :**

– చింతలపాలెం మండలం నక్కగూడెం గ్రామ లిఫ్ట్ పునరుద్ధీకరణలో భాగంగా ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ మాది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తామని ప్రజలకు ఏది అవసరమో గుర్తించి వారిని అడగకుండానే వాటిని అమలు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇది ప్రజా పాలన ప్రభుత్వమని హుజూర్ నగర్ నియోజకవర్గం లోని చింతలపాలెం మండలంలోని నక్కగూడెం గ్రామంలోని కృష్ణ నదిపై గతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ కు పునరుద్ధీకరణకు గతంలో 37.70 కోట్లు మంజూరు చేసిన నిధులతో చేపట్టబోయే పనుల ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేదికపై వారు మాట్లాడారు. కొట్లాడు తెచ్చుకున్న రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రజల కోసం కాకుండా పాలకుల కోసమే పని చేసిందని విమర్శించారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ఉంటే ఈ లిఫ్టు పదేండ్ల క్రితమే పనిచేసేదని వ్యాఖ్యానించారు. కృష్ణా నది పక్కన ఉన్న ఈ ప్రాంత అభివృద్ధికి నోచుకో పోవడం బాధాకరమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 37 కోట్లను మంజూరు చేయించి ఈ లిఫ్ట్ పనులను మరమ్మతులను చేస్తున్నామన్నారు. దీని ద్వారా 3200 ఎకరాలకు పంటలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేస్తానని చెప్పిందని అమలు చేయలేదని మాట్లాడుతున్నారని 6 గ్యారంటీలో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు అమలు చేసి చూపించామని మరో రెండు స్కీం లైన 500 కే గ్యాస్ సిలిండర్ ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఫ్రీ కరెంటు ను ప్రియాంక చేతుల మీదుగా ఈనెల 27న చేవెళ్ల జరిగే సభలో ప్రకటించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పని చేస్తామని మీలాగా మీ పార్టీ నాయకులకి ఇచ్చేటట్లుగా కాకుండా ప్రజలందరికీ స్కీంను వర్తింప చేసే విధంగా అమలు చేస్తావని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కాలేశ్వరం ప్రాజెక్టును ఏ విధంగా సక్రమమైన మార్గంలోకి తీసుకురావాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం తప్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగికి ప్రతినెల సక్రమంగా జీతాన్ని అందిస్తామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు అందించిన అభయహస్తం డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తామన్నారు. పోడు భూముల చట్టం తీసుకొచ్చి ది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పోడు రైతులు అందరికీ పట్టాలందిస్తామని అన్నారు. ధరణి వల్ల ప్రజలు రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిపై ప్రత్యేక కమిటీ వేశామని అన్నారు. ఆ కమిటీ ఆ లోపాలను గుర్తిస్తుందని వాటిని అతి త్వరలోనే సవరణలు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా రోడ్లు,లిఫ్ట్ లు పనిచేయడం లేదని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.మా ప్రభుత్వంలో నిర్మించిన పనులు మాత్రమే కనబడుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం చేసిన పనులు ఎక్కడ కనబడడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో సీఎంను కలవకుండా హోమ్ మినిస్టర్ ను కూడా బయటకి పంపిన రోజులు ఉన్నాయని కానీ మా ప్రభుత్వంలో సీఎంను నేరుగా కలిసి మీ సమస్యలను చెప్పుకోవచ్చు అని అన్నారు. లింగగిరి – యాతవాకిళ్ళ రోడ్డుకు 20 కోట్లు దొండపాడు– రాంపురం ఎక్స్ రోడ్డుకు వరకు 20 కోట్ల నిధులు మంజూరు చేస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు.

**ఈ పదేళ్లలో ఈ ప్రాంతానికి ఏ మంత్రి రాలేదు.. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ఈ ప్రాంతానికి గత ప్రభుత్వాములో ఉన్న ఏ మంత్రి కూడా రాలేదని ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గతములో నేనే వచ్చాను మంత్రి అయిన తర్వాత కూడా నేనే వచ్చానే తప్ప ఎవరూ రాలేదని ఈ ప్రాంత ప్రజల సమస్యలు ఏ ఒక్కరికి పట్టవు అని అన్నారు.నక్కగూడెం లో లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు 37.70 కోట్లను మంజూరు చేశామన్నారు.ఈ పథకం ద్వారా రైతుల పంటలకు సాగునీరు కూడా ఉపయోగ పడుతుందని అన్నారు.రైతుల ప్రతి భూములకు నీరు అందించేందుకు రెడ్లకుంట్ల అమరవరం దొండపాడు బెట్టె తండా గ్రామాలలో లిఫ్టులను ఏర్పాటుకు ఇప్పటికే నిధులు మంజూరు చేశామని అన్నారు.రైతుల పంట పొలాలకు కృష్ణానది నుండి ఎన్ని నీరు అవసరం







ఉంటుందో గుర్తించి అన్ని లిఫ్టులను ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు.సాగు తాగు విద్య వైద్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది అన్నారు.నాగార్జునసాగర్ కట్టి 60 70 ఏళ్లు అవుతున్న నేటికీ అది చెక్కుచెదరలేదని కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోతుందని విమర్శించారు.కెసిఆర్ జగన్ ఇద్దరూ ఒక్కటై సాగర్ లో నీరు లేకుండా జగన్ ఆంధ్రాకు తరలించిన పట్టించుకోలేదన్నారు. ప్రతిరోజు 10 టిఎంసిల నీరు ఆంధ్రకు తీసుకు వెళుతున్నారని తెలిపారు. హుజూర్ నగర్ కోదాడ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తానన్నారు.రోడ్డు అంట వెళ్తున్న సమయంలో మిరప తోటలో మిరపకాయలు వేరుతున్న కూలీలతో ఆగి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వారికి చేరుతున్నాయా లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దొండపాడు గ్రామంలో 400 కోట్లతో నిర్మాణం చేపట్టబోతున్న ఇన్నోవేరా లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఎస్పీ రాహుల్ హెగ్డే మైక్ టీవీ అధినేత అన్నపురెడ్డి అప్పిరెడ్డి చక్రధర్ రావు వివిధ శాఖల జిల్లా అధికారులు ఎంపీపీలు జడ్పీటీసీలు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# "యాదాద్రి"ని త్వరగా పూర్తి చేయాలి

పెరుగుతున్న అంచనాలతో ఖజానాపై అదనపు భారం ఆందోళనకరం

స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం

పాత ప్రభుత్వం పద్ధతులు, ఆలోచనలు మానుకోండి

యాదాద్రి థర్మల్ పవర్ సంపద రాష్ట్ర ప్రజలందరికి ఉపయోగపడాలి

నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలను సహించబోము

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

విక్రమార్క మల్లు

























**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి ఆయన హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లో నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలో నిర్మాణంలో ఉన్న థర్మల్ పవర్ ప్రాజెక్టును సందర్శించి, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందుగా థర్మల్ పవర్ స్టేషన్లో స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, అధికారులు, కాంగ్రెస్ నేతలు మంత్రుల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రాజెక్టు పురోగతిపై చక్కటి ప్రజెంటేషన్ ఇచ్చినందుకు డిప్యూటీ సీఎం అధికారులను అభినందించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుతం మంత్రులుగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు ఈ ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉందని గతంలో వీరిద్దరూ ఎంపీలుగా ఉన్న క్రమంలో ప్రాజెక్టు పురోగతికి కృషి చేశారని వివరించారు. ప్రాజెక్టు పూర్తికి ఇద్దరు మంత్రుల సంపూర్ణ సహకారం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే రెండుసార్లు ప్రాజెక్టు అంచనా వ్యయాలు పెంచడంతో బడ్జెట్ భారీగా పెరిగిందని ఫలితంగా రాష్ట్ర ఖజానాకు భారంగా మారిందని, ప్రజలకు ఆందోళన కలుగుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టును తొందరగా పూర్తి చేయకపోతే మోయలేని భారంగా మారుతుంది అన్నారు. అందుకే పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టాం, ఈ క్రమంలోనే థర్మల్ పవర్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. గతంలో హైదరాబాదులో ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రాజెక్టు పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఉన్న స్కిల్డ్, అన్ స్కిల్డ్ అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే అంశంపై ఆలోచన చేయాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న అన్ స్కిల్డ్ లేబర్ ఎక్కడి నుంచి వస్తున్నారు వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు సమాధానం ఇస్తూ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత స్థానికులకే అవకాశాలు కల్పిస్తామన్నారు. త్వరితగతన ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ఒక వ్యవస్థను, ఓ సమర్థమైన అధికారిని నియమించుకోవాలని సూచించారు. రోడ్లు, రైల్వే వంటి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సంబంధిత అధికారి మంత్రులతో, ఉన్నత స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటారని సూచించారు. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు ఓ పాలసీని రూపొందించాలని అధికారులు భావిస్తే అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వ పక్షాన ఎల్లవేళలా సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. మారుతున్న కాలమాన పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక విద్యుత్తు రంగాల వైపు వెళుతున్నారని వివరించారు. సోలార్, హైడ్రో, విండ్ ఎనర్జీ వంటి గ్రీన్ ఎనర్జీ రంగాలు విస్తృతంగా పెరుగుతున్నాయి, అవి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేలోపు యాదాద్రి థర్మల్ పవర్ పనులు పూర్తి కావాలన్నారు. గత ప్రభుత్వం యాదాద్రి, భద్రాద్రిలో థర్మల్ వైపు ముగ్గు చూపిందని అన్నారు. పునరుత్పాదక విద్యుత్తు తక్కువ ధరకు, కాలుష్యరహితంగా అందుబాటులోకి వస్తుందన్నారు. బీహెచ్ఈఎల్ పేరున్న ప్రభుత్వ రంగ సంస్థ యాదాద్రి పనులు త్వరగా పూర్తి చేయకపోతే ఆ సంస్థకు చెడ్డ పేరు వస్తుందన్న విషయాన్ని సంస్థ అధికారులు, ఇంజనీర్లు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు. పాత ప్రభుత్వం ఆలోచనలు, అలవాట్లు పద్ధతులు మార్చుకోకపోతే ప్రాజెక్టు వ్యయం పెరిగి ప్రతి రూపాయి రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారుతుంది అన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన ముడి పదార్థాలు అందించేందుకు మైనింగ్ కార్పొరేషన్ సిబ్బంది సిద్ధంగా ఉందన్నారు. అవసరమని భావిస్తే వారితో సమావేశం ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఈ ప్రాజెక్టు సంపద రాష్ట్ర ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడాలి ఏ కొందరి వ్యక్తుల పరం కాకూడదన్నారు.

# ఇంటిపన్ను వసూలుకు ఐదు బృందాలు

## మునిసిపల్ కమీషనర్ యూసుఫ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఇంటిపన్ను వసూళ్ల కోసం ప్రత్యేకంగా ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్టు స్థానిక మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్, వ్యాపార భవనాలపై ఉన్న ప్రస్తుత, గత బకాయిలు కలిపి మొత్తం నేటి వరకు రూ25.49కోట్ల రూపాయలు కాగా రూ5.50కోట్లు వసూలు చేశామని బకాయి రూ.19.98కోట్ల రూపాయలు ఉన్నాయని ఆయన తెలిపారు. గృహేతర, గృహాల, మిశ్రమ భవనాల పన్నులు 22.05 కోట్ల రూపాయలు ఉండగా ఇప్పటివరకు రూ.5.24కోట్ల రూపాయలు వసూలు చేశామని ఆయన అన్నారు.

అదేవిధంగా కెంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు 68.02లక్షలు బకాయి ఉండగా రూ 30.76లక్షలు చెల్లించారని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు రూ.27.08లక్షలు బకాయిలో 1.89లక్షలు చెల్లించారని తెలిపారు. ఎన్ఎస్పీ క్యాంపు క్వార్టర్స్, ఈఈ, ఎస్ఈ కార్యాలయాలు రూ.40,57,673లు, హనుమాన్ పేట్లో దుకాణ సముదాయం రూ89,31,303లు, మిర్యాలగూడ ఫంక్షన్ హల్ రూ.9,76,164లు భారీ బకాయిలున్నారని చెల్లించాలని డిమాండ్ నోటీసు పంపామని, చెల్లించకుంటే చట్టపర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి ఉన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**– కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం జాబ్మేళాను నిర్వహిస్తున్నామని, మేళాను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ జాబ్మేళా ద్వారా సుమారు 10 వేల మంది నిరుద్యోగులకు వివిధ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో విద్యావంతులైన నిరుద్యోగులు వేలాది మంది ఉన్నారన్నారు. ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల తీవ్ర నిరాశ చెందుతున్న విషయాన్ని గమనించి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా 60 కంపెనీలతో పాటు ప్రసిద్ధిగాంచిన ఫార్మా కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




# తెలంగాణ దిక్సూచి


ఆదివారం, 25 ఫిబ్రవరి 2024 పేజీలు : 8


## అంతరాష్ట్ర దొంగ అరెస్ట్



వార్త 5లో

## హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావుకు సన్మానం



**కోదాడ అక్షిత ప్రతినిధి**

హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన పల్లె నాగేశ్వరరావు శనివారం కోదాడ కోర్టులో సబ్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జిలకోర్టుల ప్రారంభోత్సవం కి విచ్చేసిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు రంగిశెట్టి వెంకటప్పయ్య శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## జాతర కోసం నిరంతరం కష్టపడ్డ అధికారులు, మీడియాకు కృతజ్ఞతలు ... మంత్రి సీతక్క



**వరంగల్, అక్షిత బ్యూరో:**

జాతర నిర్వహణకు అత్యధిక నిధులు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు, మంత్రులకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలనీదేవాదాయ మంత్రి కొండా సురేఖ రవాణా శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాల ౹జిల్లా కలెక్టర్, ఎస్పి, ఇతర 20 శాఖల అధికారులు జాతర ఏర్పాట్లకు కష్టపడ్డారనీ వార్తలను ఎప్పటికపుడు బయట ప్రపంచానికి చెరవేసిన మీడియాకు ప్రత్యేక ధన్యవాదాల వరదల మూలంగా మేడారం రోడ్లు భవనాలు మునిగిపోయాయి. తక్కువ టైంలో వాటిని మరమ్మతులు చేసి భక్తులకు ...మిగతా 2లో



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

వార్త 8లో

## కేసులు పెండింగ్ ఉంచకుండా సామాన్య మానవునికి సత్వర న్యాయం చేయాలి

కేసులు పెండింగ్లో ఉంచకుండా సామాన్య మానవునికి సత్వరం న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే అన్నారు. వివాహ సంబంధాల వివాదాలతో న్యాయం కోసం కోర్టు కోస్తున్న మహిళలను పదేపదే కోర్టులకు తిప్పకుండా సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.



వార్త 2లో



## జనగామ సబ్ సబ్ జైల్‌ను సందర్శించిన... జూనియర్ సివిల్ జడ్జి సందీప...!!

వార్త 8లో





## భేటీ బచావో భేటీ పడవో

వార్త 4లో





వార్త 2లో

## రెండో అదనపు సివిల్ జడ్జ్ కోర్టు, ఈ సేవా కేంద్రాలను ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే



## పేదల నిర్మూలన-ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు....

వార్త 8లో

# కేసులు పెండింగ్ ఉంచకుండా సామాన్య మానవునికి సత్వర న్యాయం చేయాలి

### మహిళలను కోర్టు చుట్టు పదేపదే తిప్పవద్దు

### వివాహ సంబంధ కేసులు సత్వరం పరిష్కరించాలి

### కేసులను పరిష్కరించేందుకే అదనపు కోర్టులు మంజూరు

### న్యాయవాదులు వృత్తికి వన్నెతేవాలి

### న్యాయవాద వృత్తి గౌరవప్రదమైనది

### న్యాయవ్యవస్థ బలోపేతానికి కోదాడ బార్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయం.... హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే







**కోదాడ అక్షిత ప్రతినిధి**

కేసులు పెండింగ్లో ఉంచకుండా సామాన్య మానవునికి సత్వరం న్యాయం జరిగే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే అన్నారు. శనివారం కోదాడ కోర్టులో సబ్ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ల కోర్టుల ప్రారంభోత్సవంతోపాటు కోదాడ కోర్టు భవనానికి శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. వివాహ సంబంధాల వివాదాలతో న్యాయం కోసం కోర్టు కోస్తున్న మహిళలను పదేపదే కోర్టులకు తిప్పకుండా సత్వర న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పెండింగ్ కేసులను తగ్గించేందుకే అదనపు కోర్టులను మంజూరు చేస్తున్నామని చెప్పారు. న్యాయవాదులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకొని న్యాయవ్యవస్థకు వన్నె తేవాలన్నారు కోదాడ బార్ అసోసియేషన్ న్యాయవ్యవస్థ ప్రతిష్టతకు చేస్తున్న కృషిని అభినందించారు. హైకోర్టు





జడ్జిలు వినోద్ కుమార్ లక్ష్మణ్ విజయ సేనా రెడ్డి పుల్లా కార్తీక్ లు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులకు వృత్తి నైపుణ్య విలువలను అందించాలని సూచించారు భవిష్యత్ తరాలు న్యాయవాద వృత్తిని స్వీకరించే విధంగా ఆదర్శంగా నిలవాలన్నారు అదనపు కోర్టులు కేసుల సత్వర పరిష్కారానికి దోహదపడతాయన్నారు నూతన భవన నిర్మాణాన్ని కోదాడ బార్ అసోసియేషన్ కాలయాపన చేయకుండా త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు కోదాడలో కోర్టుల భవన నిర్మాణాలు చారిత్రాత్మకంగా నిలవాలన్నారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున మాట్లాడుతూ కోదాడ కోర్టు నిర్భవన నిర్మాణానికి 25 కోట్ల రూపాయలు మంజూరు చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కోదాడ బార్ అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కోదాడకు అదనపు కోర్టులు మంజూరు చేయడం తో కక్షిదారులు దూరప్రాంతాలకు వెళ్లకుండా కోదాడలోనే న్యాయం పొందే అవకాశం కలిగిందన్నారు కోదాడకు అడిషనల్ జిల్లా కోర్టును మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాలుగా న్యాయవాద వృత్తిలో రాణిస్తున్న సుధాకర్ రెడ్డి, రాధాకృష్ణమూర్తిలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.జిల్లా జడ్జి రాంగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఎస్పీ రాహుల్ హెగ్డే హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లా నాగేశ్వరరావు ,కొల్లి సత్యనారాయణ, కోదాడ జూనియర్ సివిల్ జడ్జి భవ్య బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు జాయింట్ సెక్రటరీ సీతారామరాజు కోశాధికారి పాష,కార్యదర్శి రాజు, సూర్యాపేట డిఎస్పి రవి కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, మునిసిపల్ కమిషనర్ రమాదేవి సీనియర్ న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మేకల వెంకట్రావు సిల్వేరు వెంకటేశ్వర్లు చింతకుంట్ల రాంరెడ్డి కాకర్ల వెంకటేశ్వర్లు గట్ల నరసింహారావు జూనియర్ న్యాయవాదులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు.. కోదాడలో అదనపు కోర్టు ల ప్రారంభానికి, కోర్టుకు నూతన భవన నిర్మాణ శంకుస్థాపనకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తో పాటు న్యాయమూర్తులు కోదాడకు వస్తున్న సందర్భంగా కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వేదమంత్రాలతో పూర్ణకుంభాలతో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘన స్వాగతం పలికారు కోర్టుల ప్రారంభోత్సవం అనంతరం వేదిక వద్ద హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి హైకోర్టు న్యాయమూర్తులకు పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా ఆహ్వానించారు అనంతరం సభ కార్యక్రమాలు ముగిసిన తర్వాత వేదికపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు న్యాయమూర్తులకు మెమెంటోలు అందజేసి పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు గాలి శ్రీనివాస్ నాయుడు ప్రధాన కార్యదర్శి సాదు శరత్ బాబు కోశాధికారి పాషా, కార్యదర్శి రాజు అసోసియేషన్ సభ్యులు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో అదనపు సివిల్ జడ్జ్ కోర్టు, ఈ సేవా కేంద్రాలను ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సముదాయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సేవ కేంద్రము, రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే పోలీసుల గౌరవ వందనంను స్వీకరించారు. అనంతరం ఆయన వాటిని ప్రారంభించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ, రాజగోపాల్, సబ్ జడ్జి జి, శ్రీవాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే, సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జె, ప్రశాంతి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హైకోర్టు న్యాయమూర్తులు టి, వినోద్ కుమార్, కె, లక్ష్మణ్, బి, విజయసేన్ రెడ్డి, పుల్ల కార్తీక్, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోండ్రాల అశోక్, జనరల్ సెక్రెటరీ పోలెబోయిన నర్సయ్య యాదవ్, డిఎస్పీ జి, రవి, న్యాయవాదులు, కోర్టు పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర కోసం నిరంతరం కష్టపడ్డ అధికారులు, మీడియాకు కృతజ్ఞతలు ... మంత్రి సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామనిఏషియా లోనే కాదు ప్రపంచం లోనే అతి పెద్ద జాతర శనివారం మధ్యాహ్నం వరకే కోటి 35 నుండి 45 లక్షల భక్తులు వచ్చినట్టు ప్రాథమిక అంచన వేస్తున్నారు. రవాణా శాఖ 6000 బస్సులను నడిపింది . నిన్న సాయింత్రం వరకు 12 వేల ట్రిప్పులు 10 నుండి 12 కిమీ వైశాల్యం లో ఇంత మంది రావడం ఈ ప్రాంత బిడ్డగా గర్వకారణమని అన్నారు. ఎండ తీవ్రత వున్నా రద్దీ తగ్గలేదని. గంటలో వనప్రవేశం ఉన్న ఇంకా భక్తుల రద్దీ కొనసాగుతోందనీ మేడారం వచ్చిన భక్తులు అందరికీ తల్లుల దర్శనం అయ్యేంతవరకు యంత్రాంగం పనిచేస్తుందనీ 5090 మంది పిల్లలు తప్పి పోయారు. ఇప్పటికే 5062 పిల్లలను వారి కుటుంబానికి అప్పజెప్పాము. మిగిలన పిల్లలు సురక్షితంగా ఉన్నారు. వారి కుటుంబసభ్యులు జంపన్న వాగు దగ్గర వున్నా మిస్సింగ్ పాయింట్ దగ్గరకు రండి జాతర లోటుపాట్లు ఉంటే స్వీకరిస్తామ రానున్న జాతరకు సరి చేసుకుంటామని మంత్రి అన్నారు.



# నాంపల్లి గాంధీజీ లో ఘనంగా మూడవ వార్షికోత్సవ సంబరాలు






## – ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## – ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం మూడవ వార్షికోత్సవ సంబరాలు గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరైనారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో పాఠశాల ఫీజులు అందజేస్తామని అన్నారు. గాంధీజీ పాఠశాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఫీజులు కట్టలేని విద్యార్థుల యొక్క చిరునామా మాకు పంపించండి మేము అండగా ఉంటామని అన్నారు. గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడీ శ్రీనివాసులు చేసే మంచి పనిలో నా పూర్తి సహకారం తప్పక ఉంటుందని అన్నారు. తను ఒక రకమైన ఆలోచన విధానం గల వ్యక్తినని అన్నారు. శాసనసభ్యులుగా 2018లో ఉన్న తమ ప్రభుత్వం అధికారంలో లేనందున బెల్ట్ షాపులు నిషేధించలేకపోయామని అన్నారు. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే బెల్ట్ షాపులు కాంగ్రెస్ నాయకుల కార్యకర్తల సహకారంతో గ్రామీణ ప్రాంతాలలో నిషేధించామని అన్నారు. బెల్ట్ షాపు నిషేధించడం ప్రధాన కారణం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తుండడంతో నేటి యువత మద్యానికి బానిసలుగా తయారై పక్కదారి పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి జెడ్పిటిసి సభ్యులు ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి నాంపల్లి వైస్ ఎంపీపీ పానగంటి రజిని వెంకన్న గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి మాజీ ఎంపీపీ కాంగ్రెస్ మండల నాయకులు పూల వెంకటయ్య పెద్దిరెడ్డి సంజీవరాజు రెడ్డి గజ్జల శివారెడ్డి కత్తి రవీందర్ రెడ్డి నాంపల్లి మండలం ప్రజా పరిషత్ అధికారి స్వర్ణకుమారి మండల విద్యాధికారి గురువారావు తహసీల్దార్ దేవసింగ్ ట్రస్మా రాష్ట్ర నాయకులు పన్నాల ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎస్సై బి.లచ్చిరెడ్డి పాఠశాల డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ బంధనాదం సురేష్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డిని నిన్న సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జి ఎడి ఆదేశాలను అనుసరించి ప్రణాళిక బద్ధంగా ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించడానికి సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతనంగా ఏన్నుకోబడిన అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఎ నత్యనారాయణ అసోసియేట్ అధ్యక్షులు బి శ్యామ్ ఉపాధ్యక్షులు ఎ జగన్ మోహన్ రావు కోశాధికారి ఎమ్ ఉపేందర్ రెడ్డి జాయింట్ సెక్రటరీ ఎ పరమేశ్వర్రెడ్డి మహిళా ప్రతినిధి జి దీపారెడ్డి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్ రామకృష్ణగౌడ్ కార్యనిర్వాహక సభ్యుడు పి యాదగిరి గౌడ్ సలహాదారులు టి రవీందర్రావు జి పురుషోత్తమ్ రెడ్డి వి నరేష్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి కి పెండింగ్ లో ఉన్న 3 డిఎలలో కనీసం (1) ఒకటైన సత్వరమే పార్లమెంట్ ఎన్నికలకు ముందు విడుదల చేయాలని కోరారు. ఈ– కుబేరు లో ఉన్న బిల్లుల విడుదల పెండింగ్లో ఉన్న డిఎ ఎరియల్స్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలనని కోరగా ఈ విషయాలపై ముఖ్యమంత్రి సానుకులంగా స్పందించారని తెలియజేశారు. అదే విధంగా మెరుగైన పిఆర్సిని ప్రకటించాలని జిఓ 317 సమస్య జనరల్ బదిలీలు ఉద్యోగులకు పెన్షనర్లకు ఇహెచ్ఎస్ ను ఉద్యోగుల కాంట్రిబ్యూషన్తో వెంటనే అమలులోకి తెవాలనే ఈ విషయాలపై త్వరిత గతిన పరిష్కరించాలని కోరనైనది. ఈ రోజు జివో 317 ద్వారా నూతన జోన్స్ ఏర్పాటు చేసి అనాలోచితంగా ఉద్యోలను బదిలీ చేయడం వలన నష్టపోయిన వారికి న్యాయం చేయడానికై క్యాబినేట్ సబ్ కమిటీ వేసినందుకు ముఖ్యమంత్రిగారికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను ప్రజలకు అందించే విషయంలో ప్రతిష్టాత్మకంగా యావత్ రాష్ట్రంలో అమలు జరిగే విధంగా 33 జిల్లాలు, రెండు స్పషల్ బ్రాంచ్ హైదరాబాద్ సిటీ, సెక్రటిరేయేట్తో కలిపి దాదాపుగా 35000 వేల పైచిలుకు గెజిటెడ్ అధికారులు, 57 హెచ్.ఓ.డి యూనిట్స్ అందరం కలిసి కట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా చేప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజివో కేంద్ర సంఘనాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని ఈ సమాజానికి చాటి చెప్పుదాం

## – పేద విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలన్నదే ఉప్పల ట్రస్ట్ లక్ష్యం

## – మార్చాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉప్పల ట్రస్ట్ ద్వారా క్రీడా దుస్తుల పంపిణీ

## – ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువు ఆపవద్దు..

## – వారికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుంది

## – ట్రస్ట్ చైర్మన్ జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని ఈ సమాజానికి చాటి చెప్పుదామని ఆదిశగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. శనివారం నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామ జడ్పిహెచ్ఎస్,యూపిఎస్ పాఠశాలల విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రీడా దుస్తుల పంపిణీ శనివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ పేదరికం నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే సన్మార్గమని పేద మధ్యతరగతి విద్యార్థులు ఎక్కడ కూడా చదువు ఆపేయకూడదని వారికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ భరోసాగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం 558 మంది విద్యార్థులను 1కోటి 28లక్షలతో కార్పొరేట్ పాఠశాలలలో చదివిస్తున్నమానీ ట్రస్ట్ అధినేత వెల్లడించారు. మార్చాల ప్రభుత్వ పాఠశాలకు ఉప్పల ట్రస్టు ద్వారా 10కంప్యూటర్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కరోనా కష్టకాలంలో వేలాదిమందిని ఆదుకొని కరోనా కిట్లను అందించామని ఆయన కొనియాడారు. 27కోట్ల రూపాయలతో పేదలను ఆదుకుంటున్న ఘనత ఉప్పల ట్రస్ట్ దన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు లేని ఎడల 48 మందిని ఉప్పల ట్రస్టు ద్వారా సమకూర్చి విద్యార్థులకు విద్యాభ్యాసం అందించాలని వారికి జీతాలు ఇస్తున్నామని తెలిపారు. సమ సమాజ నిర్మాణం కావాలంటే ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలని ఆయన తెలిపారు. ప్రతి పేద ఇంట్లో తమ చిరునామా ఉండాలనేదే తమ సంకల్పంగా ట్రస్ట్ ద్వారా వేలాది మందిని చదివిస్తూ నిస్వార్థంగా నిజాయితీగా పేద విద్యార్థులను ముందుకు తీసుకుపోవడానికి ట్రస్టు ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కల్వకుర్తిలో నిరుపేద కుటుంబంలో ఉన్న పేదలకు దాదాపు 2వేల ఇండ్లు కట్టించిన ఘనత ఉప్పల ట్రస్ట్దేననీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వేంకటేశ్,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యద్మసత్యం ,తలకొండపల్లి ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,కడ్తాల్ జడ్పిటిసి దశరథ్ నాయక్లు,ఏఎంసి మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ,మాజీ సర్పంచ్లు గోపాల్ నాయక్,లలిత జ్యోతయ్య,దేశం శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్ నాయక్,సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి,దారమోని మల్లేష్,శేఖర్ యాదవ్,శృతిలయ అకాడమీ చైర్మన్ దాసు, నాయకులు విజయ్ కుమార్,సంపత్ కుమార్, శ్రీను, విట్టల్,చంద్రయ్య, రజినీకాంత్ మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ లాంఛనాలతో అంతిమక్రియలు జరపడం హర్షించదగ్గ విషయం ...మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్....






**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మరణించిన ఎమ్మెల్యే లాస్య నందిత గారి అంత్యక్రియలను ప్రభుత్వం ప్రభుత్వ లాంఛనాలతో జరిపినందుకు దుఃఖంలో కూడ నేటి రాష్ట్ర ప్రభుత్వానికీ ధన్యవాదాలు... ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి గత సంవత్సరమే కన్ను మూసిన నా దళిత(మాల ) ఎమ్మెల్యే సాయన్న అత్యక్రియలు ప్రభుత్వ లాంచనాలతో జరపడానికి అప్పటి ప్రభుత్వానికి నిబంధనలు అడ్డోచ్చాయట!? ,అలా అని అప్పట్లో అప్పటి ప్రభుత్వము స్వర్గీయ సాయన్న గారి అత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిలేదు ........ నాకు తెలిసి రాష్ట్ర స్తాయిలో ఎవరి అత్యక్రియలైన ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించాలంటే ముఖ్యమంత్రికి నిర్ణయాధికారం ఉంటుంది... కాని అప్పట్లో సాయాన్న అంత్యక్రియల సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు డిమాండ్ చేసిన ప్రభుత్వం ఆయన దహన సంస్కారాలు ప్రభుత్వ లాంఛనాలతో చేయలేదు..... కాని నేటి ప్రభుత్వం ఎమ్మెల్యే గా గెలిచిన దివంగత (ఇదు సార్లు గెలిచిన ఎమ్మెల్యే ) ఎమ్మెల్యే సాయన్న గారి కూతురు లాస్య నందిత గెలిచిన కొద్ది రోజులకే రోడ్డు ప్రమాదంలో మరణిస్తే అమే అంత్యక్రియలను ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించడం అభినందనీయం,. మరణించిన ఒక మహిళా ఎమ్మెల్యే అంత్యక్రియల పట్ల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నిజంగా అభినందనీయం. ఈ సందర్భంగా ప్రభుత్వానికి మాల మహాసభ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది...

# భేటీ బచావో భేటీ పడవో

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని యాద్గార్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో సీడీపీఓ ఆర్.మమత అధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడవో ప్రోగ్రంను నిర్వహించారు. కార్యక్రమంలో మమత మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదువుకుని పైకి రావాలని, చదువు ఒక ఆయుధంగా ఉండాలని, ఎలాంటి ప్రభావాలకు లోను గాకుండా గట్టిగా చదువులో రాణించాలని, చదువుకోవడం వల్ల సమాజంలో మంచి మర్యాద గౌరవం దక్కుతుందన్నారు. ఏదైనా ఆపద వచ్చినప్పుడు 100 కు ఫోన్ చేయాలని , 1098 చైల్డ్ లైన్ ,181 ఉమెన్ హెల్ప్ లైన్ ఫోన్స్ గురించి తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి.జ్యోతి, పాఠశాల టీచర్ ఇందిరా, అంగన్వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, సత్యలక్ష్మీ, నాగూర్బీ, పిల్లలు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ పై క్షేత్ర స్థాయిలో లబ్ధి దారులకు స్పష్టత ఇయ్యలేకపోతున్న అధికారులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఉచిత విద్యుత్ పై అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాల్లో భాగంగా 2 యూనిట్ల లోపు గృహ వినియోగదారులు దారిద్ర రేఖకు దిగువన ఉన్నటువంటి వారికి ఉచిత విద్యుత్ వర్తిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవడం లేదు గతంలో కొంతమంది బిల్లులు కట్టగా ఇబ్బందుల్లో ఉన్నవారికి ఈ పథకం వర్తించదని పూర్తి బిల్లులు చెల్లించినాకే ఈ యొక్క ఉచిత విద్యుత్ వర్తిస్తుందని కొంతమంది అధికారులు లబ్ధిదారులను బిల్లులు కట్టవలసిందిగా వేధిస్తున్నారు. అలాగే బిల్లులు చెల్లించినటువంటి లబ్ధిదారులకు కూడా ఈ పథకం వర్తిస్తుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి విద్యుత్ కార్యాలయాల్లో కానీ క్షేత్రస్థాయిలో గాని లబ్ధిదారుల వివరాలు సేకరించేందుకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయకపోవడం అధికారులు తలో సమాధానం చెప్పడంతో లబ్ధిదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఇది కొంతమందికే వర్తిస్తుందా అందరికీ వర్తించేందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టగా పోవడంతో దారిద్ర రేఖకు దిగువన ఉన్నటువంటి లబ్ధిదారులు ఇంకా ఏ రకంగా ముందుకు సాగాలి ఎవరికీ ఈ పథకం వర్తిస్తుంది అనే సమాచారాన్ని పొందలేకపోతున్నారు ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పుడు ప్రతిపక్ష నేతగా రాజకీయ సభల్లో ఎవరు కూడా కరెంటు బిల్లులు కట్టవద్దని మా ప్రభుత్వం వచ్చినాక బిల్లులన్నీ మాఫీ చేస్తామని చెప్పడం గమనార్హం ఇప్పటికైనా అధికార యంత్రాంగం ఉచిత విద్యుత్ పై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి పథకం అందరికీ ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన కైరలి ప్రైవేటు పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

## తెలంగాణ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి డిమాండ్

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**



విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన ప్రైవేటు పాఠశాలను గుర్తింపు రద్దు చేయాలని నల్లగొండ అంజి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులు ఫీజు కట్టలే%శీ%దు అన్ని మునుగోడు మండల కేంద్రంలోని ఉకోండి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ స్వామి కూరురుడు వైశ్యనందన్ యూ కే జి 25 వేలు, కూతురు యశ్వీక ఎల్ కె జి 23 వేలు, మునుగోనులోని కైరలి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు, సాయంత్రం వరకు పిల్లలు స్కూల్ నుంచి ఇంటికి రాకపోవడంతో తల్లి స్వాతి సాయంత్రం స్కూలుకు వెళ్ళగా అక్కడ పిల్లల ను చూసి స్కూవ కరస్పాండెంట్ జోసఫ్ ను ప్రశ్నించగా ఫీజు కట్టలేనందున నిర్బంధించము మహిళ అన్ని చూడకుండా స్వాతిపై చేయి చేసుకున్న కైరలి స్కూల్ కరస్పాడెంట్ జోసఫ్ పై విద్యాశాఖ అధికారి పూర్తి విచారణ జరిపి జోసఫ్ కఠిన చర్యలు తీసుకుని కైరలి పాఠశాల గుర్తింపు రద్దు చేసి చర్యలు తీసుకోవాలి అని చేస్తుంది.

# కోదాడ పీఏసీఎస్ ఇంచార్జీ చైర్మన్ గా బుడిగం నరేష్

## నియామక పత్రం అందజేసిన డిసీఓ పద్మ



**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పీఎస్ ఏఎస్ ఇంచార్జీ చైర్మన్ గా బుడిగం నరేష్ కు డిసిఓ పద్మ శనివారం నియామక పత్రం అందజేశారు. ఇటీవల చైర్మన్ గా ఉన్న ఆవులు రామారావు పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో చైర్మన్ పదవి ఖాళీ అయింది. పరిపాలన వ్యవహారాల నిమిత్తం తిరిగి కొత్త చైర్మన్ నియామకం అయ్యే వరకు వైస్ చైర్మన్ నరేష్ కు ఇన్చార్జి చైర్మన్ గా నియామకం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కమతం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తిరుగుప్రయాణమైన భక్తులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు దేశం నలుమూలల నుండి భక్తులు పోటెత్తి వచ్చారు.నాలుగు రోజులుగా మేడారం పరిసర ప్రాంతాలు



అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులతో కిట కిట లాడాయి.. అయితే నేడు సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లు వనప్రవేశం జరుగుతున్న నేపథ్యంలో అమ్మవార్లను దర్శించుకున్నారు భక్తులు తిరిగి వారి వారి స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు..భక్తుల తిరుగు ప్రయాణం సందర్భంగా ఆర్ టి సి బస్టాండ్ ప్రాంతం లోని క్యూ లైన్లు నిండిపోయాయి.ఇప్పటి వరకు దాదాపు పదివేల ట్రిప్పుల బస్సులు నదిచినట్లు అధికారులు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గుడారాలు,టెంట్లు కాళిగా దర్శనమిస్తున్నాయి.తమ యొక్క సామగ్రినీ,పిల్లలను చేతిలో పట్టుకొని తిరుగు ప్రయాణం సాగిస్తున్నారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

## 25 లక్షల విలువగల పరికరాలు సీజ్ చేసి కేసు నమోదు చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు.

## విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి రవి

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి :**

జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం ఉదయం జాతీయ రహదారి 65 పై సూర్యాపేట పట్టణం జనగాం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న గూడ్స్ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో సౌండ్ సిస్టం కు సంబందించిన ఎలక్ట్రానిక్ పరికరాలను గుర్తించడం జరిగినది. వాహనంలో ఉన్న నల్గొండ జిల్లా అడివిదేవులపల్లి మండలానికి చెందిన కుర్ర తుల్చా అనే వ్యక్తిని విచారించగా దొంగిలించిన వస్తువులు అని ఒప్పుకున్నాడు. దీనిపై కేసు నమోదు చేసి విచారించగా కోదాడ కు చెందిన దరావత్ బాలకృష్ణ, బర్మావత్ గురు చరణ్, నల్గొండ జిల్లా కు చెందిన రమావత్ వంశీ లతో కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు అని డి.ఎస్.పి తెలిపినారు. నిందితుల నుండి 25 లక్షల విలువగల సౌండ్ సిస్టమ్స్ కు సంభందించిన ఎలక్ట్రానిక్ పరికరాలు 27- ఆంప్లిఫయర్లు, 7 - క్రాస్ ఓవర్స్, 6-మిక్సర్లు స్వాధీనం చేసుకోవడం జరిగినది అన్నారు. %ూ%-1 నిందితుడు కుర్ర తుల్చా పై గతంలో సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో బైక్ దొంగతనం కేసు కలదు. %ూ%-2 బాలకృష్ణ, %ూ%-3 గురు చరణ లపై గతంలో కోదాడ టౌన్ పి. యస్ లో గంజాయి కేసు లో ముద్దాయిలుగా గత నేర చరిత్ర ఉన్నది అన్నారు.నిందితుడు కుర్ర తుల్చ హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవిస్తూ వచ్చే డబ్బులు సరిపోక తన స్నేహితులైన కోదాడ కు చెందిన బాలక్రిష్ణ, సిద్దు, గురు చరణ్, గురు లతో కలిసి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి పూట ఫంక్షన్ హాల్ లలో, డీజే షాప్ ల ముందు ఉంచిన డీజే సౌండ్ సిస్టమ్ లను ఎలాగైనా దొంగిలించి వాటిని అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దాం అనుకోని పథకం వేసుకొని దిల్ షుక్ నగర్ లో గల లాంగ్ డ్రైవ్ కార్స్ లలో కార్ లను కిరాయికి తీసుకోని అక్కడి నుండి బయలుదేరి గత సంవత్సరం నవంబర్ నెల నుండి మాచర్ల, సూర్యాపేట, కోదాడ, చిలుకూరు, చివ్వెంల ఏరియా లలో రాత్రి పూట సంచరిస్తూ ఫంక్షన్ హాల్ లలో, డీజే షాప్ ల ముందు ప్రోగ్రామ్ చేసి వచ్చాక పార్కింగ్ చేసిన వాహనాలలో నుండి ఆంప్లిఫయర్లు, మిక్సర్లు, క్రాస్ ఓవర్స్, లను దొంగిలించి వాటిని ఒక దగ్గర దాచి పెట్టి వీలు కుదిరినప్పుడు వేరే ప్రాంతాలకి తీసుకోని వెళ్ళి అమ్ముదామని అనుకోని ఈ రోజు ఒక వాహనాన్ని కిరాయికి తీసుకోని వాటిలో దొంగిలించిన డీజే సౌండ్ సిస్టమ్ వస్తువులను తరలిస్తుండగా జనగాం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వాహనం అనుమానాస్పదంగా వెల్లుతుండగా దానిని ఆపి చెక్ చేసి అందులో గల వ్యక్తి ని విచారించగా, అతను మాచర్ల, సూర్యాపేట, కోదాడ, చిలుకూరు, చివ్వెంల లలో చేసిన దొంగతనాలు ఒప్పుకోగా పంచనామా జరిపి రిమాండ్ కు పంపనైనది అని అన్నారు.ఈ కేసు లో బాగా పని చేసిన సూర్యాపేట పట్టణ సిఐ జి. రాజశేఖర్, ఎస్సైలు యస్.కె. యాకూబ్, పి. లోకేష్, బాలక్రిష్ణ, మరియు క్రైమ్ సిబ్బంది కరుణాకర్, కృష్ణ, సైదులు, ఆనంద్,మధు మరియు ఐ.టి సెల్ సుధాకర్, రవిలను సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఈ సందర్భంగా అభినందించడం జరిగినది అని డి.ఎస్.పి తెలిపినారు. ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి ఎస్పి రివార్డ్స్ ప్రకటించారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు... అన్నదానాలు....

**ఆలయ పూజారి జంగిలి ఆంజనేయులు....**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగరం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు తలపెట్టిన సత్యనారాయణ స్వామి వ్రతాలు, శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఆలయ పూజారి జంగిలి ఆంజనేయులు, ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, సత్యనారాయణ స్వామి వారికి అలంకరణ నిర్వహించి. సత్యనారాయణ స్వామికి నైవేద్యాలు సమర్పించి, భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పూజారి జంగిలి శ్రీరామ్,సవాద్ మల్లారెడ్డి, సవాద్ కర్ణాకర్ రెడ్డి, నరసమ్మ,రా పెల్లి చక్రపాణి, పల్లపు రామకృష్ణ, ఇజ్జగిరి నారాయణ, బత్తిని బాల మల్లయ్య, ఎర్రోజు శ్రీనివాస్, ఇజ్జగిరి కిష్టయ్య, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రైతుకు రక్షణ కరువు

## ఐక్య ఉద్యమాలే రైతుకు రక్ష -రౌండ్ టేబుల్ సమావేశంలో జస్టిస్ చంద్రకుమార్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

అతి పెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో రైతుకు రక్షణ కరువైందని రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ ఆరోపించారు. రైతుకు దన్నుగా నిలవని ఏ ప్రభుత్వం మనజాలదని ప్రస్తుత పాలకులు సైతం ఆ విషయాన్ని గుర్తెరగాలని ఆయన సూచించారు. కిసాన్ సంయుక్త మోర్చా తెలంగాణ విద్యా వంతుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలు ఢిల్లీ ఆందోళన - ప్రభుత్వ తీరు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన -జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ భారత దేశ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఇందుకు కారణం కొంత మేర ప్రకృతి కారణమైతే 80 శాతం పాలక వర్గాల తీరే సంక్షోభానికి కారణమన్నారు. పారిశ్రామిక వర్గాల పైన ప్రత్యేకించి కార్పొరేట్ రంగాల పై ఉన్న ప్రేమ రైతాంగం పై పాలకులకు లేకపోవడం శోచనీయమన్నారు.కార్పొరేట్ సేవలో పాలకులు తరిస్తున్నారని అప్పుల పాలైన రైతాంగాన్ని ఆదుకోవడానికి ఆర్థిక నిబంధనలు అడ్డు వస్తాయి కానీ కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు రద్దు చేసేందుకు మాత్రం ఎటువంటి నిబంధనలు అడ్డు రావని చంద్రకుమార్ తెలిపారు. రైతాంగంతో పాటు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేసే నూతన సాగు చట్టాలను రద్దు చేయాలని రైతాంగం చారిత్రాత్మక పోరాటం - నిర్వహిస్తుందని ఇందులో పాల్గొంటున్న రైతులు చారితార్థులని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించనంత కాలం ఈ ఇబ్బందులు తప్పవని చెప్పిన చంద్రకుమార్ రైతుల పట్ల పాలకులు శత్రు పూరిత వైఖరిని - అవలంభిస్తున్నారని ఇది ఎప్పటికీ సమాంజసం కాదన్నారు. రైతాంగ హక్కులను పరిరక్షించాల్సిన పాలకులే భక్షిస్తే ఢిల్లీ తరహా పోరాటాలు రాక తప్పదన్నారు. ఇప్పటికైనా ఐక్య ఉద్యమాలే రైతుకు రక్ష అన్నారు. మున్ముందు పాలకులపై ఒత్తిడి తెచ్చేందుకు మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. ఢిల్లీ తరహా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు సంఘీభావంగా మార్చి 14న జరిగే ఆందోళనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.వంజాకు లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ కిసాన్ సంఘ్ నాయకులు నల్లమలవెం కటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్రావు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వివిధ రైతు సంఘాల నాయకులు మలీదు నాగేశ్వరరావుఅడపా రామకోటయ్య ఇంద్రసేన తెలంగాణ విద్యా వంతుల వేదిక అధ్యక్షులు రవీందర్. అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షులు లింగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అశ్రుస్వరం పుస్తక పరిచయ సభ పుస్తకాలు సమాజాన్ని పరిచయం చేస్తాయి

**విశ్రాంత తెలుగు అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పుస్తకాలు సమాజాన్ని పరిచయం చేస్తాయని కె. ఆర్. ఆర్ కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు శ్రీరామ కవచం. వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ప్రముఖ కవి, రచయిత పెద్దిరెడ్డి. గణేష్ రచించిన కవితా సంపుటి అశ్రుస్వరం పుస్తక పరిచయ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పుస్తక పఠనంతో విజ్ఞానం, వికాసం, పరిపూర్ణత పెరుగుతుందని అన్నారు. సమాజంలో గొప్ప వారంతా పుస్తక పఠనం అలవాటు ఉన్నవారేనని సమాజంలో జరుగుతున్న సామాజిక అంశాలపై తన రచనలతో పుస్తకం రాసిన పెద్దిరెడ్డి గణేష్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు.అశుస్వరం పుస్తకాన్ని ప్రతి ఒక్కరు చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల. కృష్ణమూర్తి, హనుమంతరావు,శ్రీనివాస్, సీల. అవిలేను, ఏచెల్. శశి, సంద్రాల.మల్లయ్య, నరసింహ రాజు, చెన్నకేశవ వులు, వెంపటి. రమణ, కోదాడ పట్టణ సాహిత్య ప్రియులు, రచయితలు, కవులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 25000 ఆర్థిక సాయం

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం24**

రెండు కిడ్నీలు ఫేయిల్ అయి వారానికి మూడు సార్లు డయాలసిస్ చేయించుకుంటన్న నిరుపేద జర్నలిస్టుకు సంజయ్ కుమార్ కు దాతలు ఆర్థికంగా అండగా నిలవాల్సిన అవసరం ఎంతైన ఉందని పోచారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్ కుమార్ కోరారు పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన చిన్నపాక సంజయ్ కుమార్ గత కొన్ని రోజులుగా రెండు కిడ్నీలు పాడవడంతో ఘట్కేసర్ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటన్నారు. అసలే నిరుపేదరికం అందులో కిడ్నీ ఫేయిల్ కావడంతో కుటుంబ ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాత మీసాల రాజేష్ కుమార్ శనివారం 25000 ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు రాజేష్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఇలాంటి జర్నలిస్టు లకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రతి నెల మందుల ఖర్చులకు 20 వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దయానియ స్థితిలో ఉన్న జర్నలిస్టుకు స్ఫూర్తి ఆర్గనైజేషన్ అండగా నిలిచి దాతల సహకారంతో ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సూచించారు. సంజయ్ కుమారుకు దాతలు ఆర్థిక సహకారం అందించాలని



పిలుపు నిచ్చారు. అంనంతరం స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య మాట్లాడుతూ నిరుపేద జర్నలిస్టు సంజయ్ కుమార్ కు అండగా నిలవాలని కోరిన వెంటనే స్పందించి 25000 ఆర్థిక సహకారం అందించడం హర్షనీయమని, దాతలు ముందుకు వచ్చి సంజయ్ కుమార్ కు అండగా నిలవాలని కోరారు. అనంతరం స్ఫూర్తి ఆర్గనైజేషన్ వినతి మేరకు సన్ రైస్ ట్రస్ట్ సభ్యులు సంజయ్ కుమారును పరామర్శించి, తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు, ప్రధాన కార్యదర్శి కంది సత్యనారాయణ, సభ్యులు పరుశరాము, తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా చిమ్ముల నరేందర్ రెడ్డి నియామకం...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లాలో సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లాలోని పలుమండలాల అధ్యక్షులను,మోర్చా ల అధ్యక్షులను బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి శుక్రవారం ప్రకటించడం జరిగినది.ప్రస్తుతము ఉన్న మండల అధ్యక్షులను జిల్లా కమిటీలో బాధ్యులుగా వారి సేవలను వినియోగించుకోవడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు తెలియజేసారు.బచ్చన్నపేట మండల అధ్యక్షునిగా చిమ్ముల నరేందర్రెడ్డినియమితుయ్యారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల అద్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నా పైన నమ్మకం తో బచ్చన్నపేట మండల అధ్యక్షులు గా అవకాశం ఇచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు, డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి కి, నా తోటి నాయకులకి, కార్యకర్తలకి,పేరు పేరున ధన్యవాదములు తెలుతున్నానన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**అక్షిత న్యూస్ రాయపర్తి**

పాలకుర్తి నియోజకవర్గంలో చెన్నూరు రిజర్వాయర్ భూములు కోల్పోయిన బాధిత రైతులకు అదేవిదంగా పాలకుర్తి రిజర్వాయర్ బొమ్మర గ్రామంలో భూములు కోల్పోయిన బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలని అదే విదంగా పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వున్న %వా=వ్రా% కెనాల్ ద్వారా రైతులకు సాగు నీరు అందేలా చూడాలని రెవెన్యూ గృహనిర్మాణ సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి వినతి వినతి పత్రాన్ని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి బాధిత రైతులను ఆదుకుంటామని త్వరగా నష్టపరిహారం అందేలా చూస్తానని పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు యశస్విని రెడ్డి చెప్పారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృదే ద్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తాం..

## ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు,చెరువుల అన్యాక్రాంతం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి డివిజన్ అభివృదే ద్యేయంగా ప్రతి అడుగు ముందుకు వేస్తాం అని తెలిపారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ శనివారం రోజు అల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని శంశిగుడా, సాయి చరణ్ కాలనీ ,శ్రీరాం నగర్,కృష్ణ వేణి కాలనీ,సాయి ప్రశాంత్ నగర్ కాలనీ ఇంద్రహిల్స్ లో నెలకొన్న వాటర్, డ్రైనేజ్, రోడ్, వీధి స్తంభాల సమస్యలపై స్థానిక నాయకులు,ప్రజలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతి,డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్,నాయకులు మనెపల్లి సాంబశివరావు, ప్రభాకర్,, రూబెన్ గోపాల్,లింగం,సంగారెడ్డి, సుధాకర్, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



# జనగామ జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన షేక్ రిజ్వాన్ భాషా....

## కలెక్టర్కు, అదనపు కలెక్టర్లు స్వాగతం పలికారు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**






తెలంగాణలో శుక్రవారం రోజున ఐఏఎస్ అధికారుల బదిలీలు జరగాయి అందులో జనగామ జిల్లాకు చెందిన కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య బదిలీ అయ్యారు... జనగామ కు కొత్తగా వచ్చిన కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష వచ్చిన విషయం జనగామ ప్రజలకు తెలిసినదే.... శనివారం నాడు, జనగామ జిల్లా కలెక్టర్ గా విదులలో చేరిన రెజ్వాన్ భాషా షేక్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని సూచించారు... అనంతరం జిల్లా అధికారులతో ప్రధాన సమావేశ మందిరంలో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి,శాఖ ల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.అంతక ముందు కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్, లు ఆయనకు స్వాగతం పలికారు.



# శ్రీ తిరుమలనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి.....









**అక్షిత, తిరుమలగిరి (సాగర్),**

తిరుమలగిరి సాగర్ మండలం, తూటిపేట తండ గ్రామ పంచాయతీ పరిధిలో గల కొనేటిపురం తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి ఆహ్వానం మేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.శ్రీ పద్మావతి సమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం (తలంబ్రాలు) శ్రీ రాయప్రోలు మురళీ స్వామి గారిచే అంగరంగ వైభవంగా జరుపబడింది.బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ చుట్టూ అందమైన ప్రకృతి నడుమ తిరుమలనాథ స్వామి దర్శనం చేసుకోవడం అనేది ఎంతో అనుభూతి కలుగుతుంది అని అన్నారు.భక్తులు విశేష పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు.తదనంతరం ప్రసాద వితరణ ప్రారంభించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి,తదనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం వేళలో ఎడ్ల పందాలను ప్రారంభించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, షేక్ ముస్తాఫ, వెటర్నరీ డాక్టర్ అజ్మీర్,సంజీవరెడ్డి, శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, రిక్కల రామకృష్ణా రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్,గౌరు శ్రీనాథ్, వెంకట్,ఆంగోతు సురేష్,దేపావత్ శ్రీను నాయక్, వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి, సతీష్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, సెక్రటరీ రామకృష్ణా రెడ్డి,ఇస్రం లింగస్వామి,గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, పాతనబోయిన కోటేష్, ఇస్రం ప్రశాంత్, మల్లిఖార్జున చారి, రమేష్ చారి,బ్రహ్మం మరియు తదితరులు పాల్గొన్నారు...

# మేడారంలో.... తడ్వాయి మధ్య 15 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసిన వాహనాలతో తాడ్వాయి మధ్య సుమారు 15 కిలోమీటర్ల మేర ఆర్టీసీ బస్సుల మార్గంలో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఇరువైపుల వాహనాలు ముందుకు కదలకపోవడంతో భక్తులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. తాడ్వాయి అడవిప్రాంతంలో ట్రాఫిక్ జామ్ కావటం వల్ల సుమారురెండు గంటలు వెయిట్ చేశామని, చిన్న చిన్నపిల్లలు చీకటిలో ఇబ్బంది పడ్డారని తెలిపారు.తినడానికి, తాగటానికి కూడా సౌకర్యాలు లేక

**చాలా ఎవరికైనా చెప్పడానికి సెల్ ఫోన్ నెట్ వర్క్సౌకర్యం లేక ఇబ్బంది పడ్డామంటూ అధికారుల**

తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడారం సమ్మక్క సారక్క గద్దెల వద్దకు దర్శనానికి వెళ్లే ముందు క్యూలైన్లో సరిగ్గా సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. వందల వేల సంఖ్యలో భక్తులు ఒకరు ఒకరు నెట్టేసుకుంటూ ముందుకు సాగారు. వృద్ధులు, చిన్న పిల్లలు, ఉన్నవాళ్లు మాత్రం, లగేజీ బ్యాగులతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విఐపిల తాకిడితో సాధారణంగా వెళ్లే భక్తులకు ఆపడంతో అధికారులతో వాగ్వాదానికి దిగుతూ, ఇటు దేవాదాయ శాఖ వారిని అటు ప్రభుత్వ అధికారులను, మంత్రులు , ముఖ్యమంత్రిపై తీవ్ర విమర్శలు చేశారు.

## మేడారంలో సౌకర్యంగా ఆర్టీసీ క్యూ లైన్లు...

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆర్టీసీ వారు జిల్లాల వారీగా క్యూలైన్ ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడంలో ఎంతో ముఖ్య పాత్ర పోషించారని, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా అన్నట్లుగా ఆర్టీసీ ఎండి సజ్జనార్ చేసిన ప్రకటన ప్రకారం ఆర్టీసీ అధికారులు వివిధ ప్రాంతాల నుండి మేడారంలోని సమ్మక్క సారక్క గద్దెల వరకు తీసుకపోవడానికి చాలా కృషి చేశారు. ప్రైవేట్ వాహనాలకు మాత్రం ఐదు కిలోమీటర్ల నుండి పది కిలోమీటర్ల వరకు వాహనాలను ఆపి వారికి కేటాయించిన పార్కింగ్లలోనే వాహనాలను పంపించారు. భక్తులు ఖాళీ నడకన రావడంతో జంపన్న వాగు పోవడం గద్దెల వద్దకు రావడం చాలా



కష్టాలు పడ్డారన్నారు.

## మేడారంలో విషాదఛాయలు...

మేడారం మహా జాతరలో విషాదం చోటుచేసుకుంది ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఉమ్మడి వరంగల్, జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామానికి చెందిన చింతల కొమురయ్య ( 68) జంపన్న జంపన్న వాగు వద్ద గుండెపోటుతో మరణించాడు. ఉమ్మడి నిజాంబాద్ కామారెడ్డికి చెందిన సాయిలు జంపన్న వాగులు స్నానం చేస్తూ వాగులో కొట్టుకపోయి చనిపోయినాడు. దీంతో ఈ రెండు సంఘటనలు జాతరలో విషాదా విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

# జనప్రియ ఇంజనీర్స్ ఎండి రవీందర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు ట్రెస్ పాస్ కేసు నమోదు

**- పోలీసులను అడ్డం పెట్టుకొని బాధితుల కు బెదిరింపులు**

**- కోర్టు ను ఆశ్రయించిన బాధితులు**

**- కోర్టు ఆదేశ%శీ%తో దౌర్జన్యానికి యత్నిస్తున్న వారిపై**

**ఎస్సి ఎస్టీ అట్రాసిటీ ట్రెస్ పాస్ కేసు నమోద,**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

తనది కానీ భూమి పై ఓ బడా బిల్డర్ ఎలాగైనా కోట్ల విలువైన భూమిని దక్కించుకోవడానికి శత విధాలుగా ప్రయత్నిస్తూ, పోలీసుల చేత తమ పై తప్పుడు కేసులు పెట్టించి వేధింపులకు గురిచేస్తున్నాడని భాధితుడు కిశోర్, సంపత్ తెలిపారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని మక్త మహబూబ్ పేట్ సర్వే నెంబర్ 44/1 లో ఏ. విశాలాక్షి, పి. రుక్మిణి, జి. మల్లారెడ్డి లకు చెందిన ఆ భూమిలో పట్టాదారులు సూచిక బోర్డులను ప్రతీ సారి జనప్రియ ఇంజనీర్స్ సిండికెట్ ప్రయివేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజంగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,అతని ఉద్యోగి గౌతమ్ రెడ్డి లు గత సంవత్సర కాలం నుండి బోర్డులు, క%శీ%టైనర్ తొలిగి%శీ%చి, రాత్రికి రాత్రి టిప్పర్ల ద్వారా మా భూమిలో మట్టి నింపుతుండగా అడ్డుకున్న తమ పై పోలుసులతో అక్రమ కేసులు పెట్టించారని బాధితులు సంపత్ కుమార్, కిశోర్ లు తెలిపాడు. తాము మియాపూర్ పోలీసులకు పిర్యాదు చేయడానికి వెళ్తే తమ పిర్యాదు తీసుకోకపోవడంతో కోర్టు లో ప్రయివేట్ పిర్యాదు దాఖలు చేశామని తెలిపారు. గతం లో పోలీసులు తమను ఇబ్బందులకు గురి చేస్తు%శీ%డడం తో పోలీస్ నాట్ టూ ఇంటర్ ఫియర్ అని కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకున్నప్పటికీ అక్రమార్కులకు అండగా నిలిచి కోర్టు ఆదేశాలను దిక్కరించిన పోలుసులు తమ గోడు వినిపించుకోకపోగా దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారికీ అండగా నిలిచిన పోలీసులపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేశామని, వారి ఆదేశాలమేరకు అక్రమార్కులకు అండగా నిలిచిన పోలుసుల పై కూడా ఎఫ్ ఐ ఆర్ నమోదయినట్లు, తమను దూసించిన రవీందర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి లపై ఎస్సి ఎస్టి కేసునమోదయినట్లు తెలిపారు.అదేవిదంగా ఒక పోలీసు ఉన్నతిధికారిపైన విచారణ జరుగుతున్నదని వారు పేర్కొన్నారు. సంపత్ నాయక్ పిర్యాదు మేరకు రవీందర్ రెడ్డి, గౌతమ్ రెడ్డి లపై ఎస్సి ఎస్టి కేసు నమోదయిందని, మియాపూర్ సి ఐ దుర్గ లింగా ప్రసాద్ తెలిపారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**అక్షిత న్యూస్ మాదుగులపల్లి:**

విద్యార్థి, విద్యార్థినుల కోరిక మేరకు ఎంతో ఉత్సాహంగా మాడుగులపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో స్వపరిపాల దినోత్సవం ను ఘనంగా నిర్వహించామని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రు అన్నారు. స్వపరిపాలన దినోత్సవం లో పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని, వ్యవహరించారని తెలిపారు. ఇందులో టీచర్లు, తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపటం ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. విద్యార్థులు వివిధ హోదాల్లో నిర్వహించిన బాధ్యతలను సక్రమంగా జిల్లా కలెక్టర్ గా దర్శనం దివ్య శ్రీ, డిఇఓ గా దైద అర్చన, ఎం ఈ ఓ గా బిందు హెచ్ యం గా పిట్టల అనూశ్రీ, తాసిల్దార్ గా బాలు, గంగరాజు,లోకేష్,కార్తిక్,జోనల్, హారిక, గోపి, శివ వివిధ హోదాల్లో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సం ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ సబ్ సబ్ జైల్ ను సందర్శించిన... జూనియర్ సివిల్ జడ్జి సందీప...!!

**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

శనివారం రోజు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ గారి ఆదేశానుసారం జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి కె. సందీప సబ్ జైల్, జనగామను సందర్శించారు. ప్రతి ఖైదీని వారి కేసు వివరాలను తెలుసుకున్నారు. ఒక్కసారి చేసిన తప్పును ఇంకొకసారి చేయవద్దు అన్నారు. విడుదల అయిన తర్వాత మంచి ప్రవర్తనతో ఉండాలి అన్నారు. ఖైదీలకు పెట్టే ఆహారాన్ని పరిశీలించారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జ్ తో పాటు మంచాల రవీందర్ (రవీంద్ర) అడ్వకేట్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్.., అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇట్టబోయిన జోష్న, మరియు అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# పేదల నిర్మూలన- ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు....

**జనగామ జూనియర్ సివిల్ జడ్జి కే సందీప...**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ,జనగాం, జిల్లా కోర్ట్ ఆదేశాలతో శనివారం రోజు అనగా 24 /2/ 24న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్, డి రవీంద్ర శర్మ గారి ఆదేశానుసారం పేదల నిర్మూలన పై లీగల్ అవేర్నెస్ క్యాంప్ ,ఇందిరానగర్, జనగాంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి కె.సందీపా ఆధ్వర్యంలో సర్కస్ చేస్తూ జీవనోపాధి గడుపుతున్న పేదల కాలనీ ని సందర్శించి వారికి చట్టాలపై అవగాహన కల్పించారు. పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం ఇచ్చే పథకాలను గురించి కచ్చితంగా పేద ప్రజలకు అవగాహన ఉండాలని వారికి తెలియజేశారు. ఇందిరానగర్ లో ఉన్న సర్కస్ నడుపుకునే పేదవాళ్లు సాయంత్రం చదువుకోవడానికి వసతి కల్పించండి అని జడ్జి గారిని రిక్వెస్ట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పక్కనే ఉన్న రాగల శ్రీహరి అడ్వకేట్ గారిని సాయంత్రం పూట సమయం చూసుకొని వీళ్ళకి చదువు చెప్పమని ఆదేశించడం జరిగినది. అదేవిధంగా వారికి చట్టపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థకు రాతపూర్వకంగా దరఖాస్తు ఇచ్చినచో అట్టి దరఖాస్తుపై దిగలే యాక్షన్ తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇందిరానగర్ నియోజకవర్గం కౌన్సిలర్ అనిత , రాగల శ్రీహరి, ఎం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితునికి ఆపన్న హస్తం

## వైద్య ఖర్చుల నిమిత్తం 50,000 ఆర్థిక సాయం



**అక్షిత చిట్యాల:**

తమతో పాటు కలిసి చదువుకున్న స్నేహితుని ఆరోగ్యం బాగోలేక మంచాన పడడంతో అతనితో 1994-95 లో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు శనివారం స్నేహితునికి చికిత్స నిమిత్తం 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి చేయూతను అందించారు. వివరాల్లోకెళ్తే చిట్యాల మండలంలోని వేంబాయికి చెందిన గుణగంటి వెంకటేష్ గత కొంతకాలంగా లివర్ సమస్యతో బాధపడుతున్నాడు. వైద్యులు ఇతనికి లివర్ మార్పిడి చేస్తే గాని పరిస్థితి చక్కబడదని చెప్పడంతో అందుకుగాను అతని ఆర్థిక స్తోమత సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తన మిత్రులు వెంటనే స్పందించి మిత్రుని ఇంటికి వెళ్లి పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంభం శ్రీను, సాగర్ల నరసింహ, గురుజ లింగయ్య, ఉయ్యాల పాండు, సుజాత, కవిత, రూప, తదితరులు పాల్గొన్నారు..

# విజయ్ సంకల్ప యాత్రను పెద్ద ఎత్తున విజయవంతం చెయ్యండి.సూర్యరావు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



భాగ్యలక్ష్మి క్లస్టర్ విజయ సంకల్ప యాత్ర రేపు సాయంత్రం 4.00లకు కూకట్ పల్లి అసెంబ్లీకి చేరుకుంటున్న సందర్భంగా నియోజకవర్గం లోని భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున విజయ సంకల్ప యాత్రలో పాల్గొనవలసిందిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యరావు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు, అనంతరం వారు మాట్లాడుతూ రేపు సాయంత్రం 4.00 లకు వివేకానంద నగర్ డివిజన్ హనుమాన్ ఆలయం వద్దకు బస్సు యాత్ర చేరుకుంటుందని అక్కడి నుంచి కూకట్ పల్లి డివిజన్ లోని రామాలయం మీదుగా బిజెపి కార్యాలయం, కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ అక్కడి నుంచి రమ్య గ్రౌండ్స్ ఫోర్త్ ఫేస్ మీదుగా కైలాపూర్ చివరగా మూసాపేట్ డివిజన్ లోని శ్రీ చిత్తరమ్మ ఆలయం వద్ద రాత్రి 8.00 లకు బహిరంగ సభ ఉంటుందని తెలియజేశారు, నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడ ఈ యొక్క విజయ సంకల్ప యాత్రలో పాల్గొని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మన మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీ విజయంలో మనము కూడ పాత్రులై దేశ అభివృద్ధికై వారికి సహకరిస్తామని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు, ప్రధాని నరేంద్ర మోడీ మీ స్వార్థంగా దేశం కోసం పనిచేస్తూ ఏలాంటి అవినీతి మచ్చ లేకుండా పది సంవత్సరాల పాటు భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేసి అభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచంలోనే అగ్రగామిగా చేసే ప్రయత్నంలో భాగంగా మనందరం కూడా మరోసారి మోడీ సర్కార్ అని వారిని ప్రధానమంత్రిగా పార్లమెంటుకు పంపించవలసిన అవసరం ఎంతైనా ఉందని, దానికి మీరందరూ కూడ ఈసారి భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలబడవలసిన అవసరం ఎంతైనా ఉందని,తెలియజేస్తూ రేపు మన నియోజకవర్గంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజా సంకల్ప విజయసంకల్పయాత్ర మరియు బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా, మీ అందరు కూడ నిస్వార్థంగా రేపటి విజయ సంకల్ప యాత్ర మరియు సమావేశంలో పాల్గొంటారని ఆశిస్తున్నాను అని అన్నారు.

# ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పాపారాయుడు నగర్ లో గల శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో శ్రీ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానంమేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతా రామచంద్రస్వామి వార్ల కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

